

మాతృ భాషను తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా చెప్పాలి

మంత్రి తుమ్మల


16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 08, మార్చి 2024 16 పేజీలు



# భద్రాద్రికి.. మంచి రోజులు

## తెరపైకి మళ్ళీ మాస్టర్ ప్లాన్

- రామాలయం అభివృద్ధికి నిధులు
- రేవంతుడి నోట రామాలయం మాట
- నివేదికను సిద్ధం చేస్తున్న దేవస్థానం
- రామ భక్తుల్లో హర్షాతిరేకాలు

**ప్రభాతవార్త భద్రాచలం :** మన సీతారామ స్వామికి మళ్లీ మంచి రోజులు రానున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అటకెక్కిన సుందర భద్రాద్రి ప్రగతి మాస్టర్ ప్లాన్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఇందుకు సంబంధించి హైదరాబాదులో బుధవారం డిప్యూటీ సీఎం, జిల్లా మంత్రులు భద్రాచలం రామాయలం అధికారులతో సమాలోచనలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రామాలయం ప్రగతి సాధ్యం కాబోతుందన్న సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో రామభక్తుల్లో హర్షాతి రేఖాలు వ్యక్తమవుతున్నాయి. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించి నివేదికను కోరిన నేపథ్యంలో భద్రాచలం శ్రీసీతారాచంద్రస్వామి దేవస్థానం అధికారులు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 11న భద్రాచలం రాముని దర్శనానికి తెలంగాణ సీఎం రానున్న నేపథ్యంలో భద్రాద్రి అభివృద్ధికి సంబంధించి నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే ఇక సుందర భద్రాద్రికి లైన్ క్లియర్ అవుతుంది.

2వ పేజీలో...



2 లో..

## వివిధ రంగాల్లో మహిళలే బలవంతులు

**కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**కలెక్టరేట్‌లో మహిళా దినోత్సవ వేడుకలు**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7 – ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఐడీవోసీ కార్యాలయంలో రెవెన్యూ మహిళా ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల పాల్గొన్నారు. మహిళలు, పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు.

## దేశ చరిత్రలో మహిళ పాత్ర.. అద్వితీయం

**వీరవనితల పోరాటానికి చిహ్నమే మహిళా దినోత్సవం**

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:** అవనిలో సగం.. అతనిలో సగభాగం..లాలించే తల్లిలా.. ప్రేమ పంచే ప్రియురాలిగా.. ఎంతో మంది వీరవనితలు.. ఎన్నో పోరాటాలు.. అడుగుఅడుగున అటంకాలు.. చరిత్రలో మొదటి పేజి నుంచి ఈ రోజు వరకు దేశంలో స్త్రీల పాత్ర అద్వీతీయం. అప్పటి రుద్రమదేవి నుండి నేటి మలాల వరకు పోరాడాని స్త్రీలే లేరు. గడప బయటికి వచ్చేవారు కొందరైతే గడప లోపలే పోరాడుతున్నవారు



16వ పేజీలో...

## రూ.28 కోట్ల విలువైన.. 11,545 కేజీల గంజాయి దహనం

ఎస్పీ రోహిత్‌రాజు




2 లో..

# భద్రాద్రికి మంచి రోజులు..!

(మొదటి పేజీ తరువాయి..)

-తెరపైకి మళ్లీ సుందర భద్రాద్రి మాస్టర్ ప్లాన్...

భద్రాచలం దివ్య క్షేత్ర ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం భద్రాచలం రామాయలం అధికారులతో, ఇతర స్థపతులతో సమావేశం అయ్యారు. సమగ్ర ప్రణాళికలతో రావాలని నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆలయ అధికారులకు సూచించినట్లు తెలిసింది. బుధవారం రాష్ట్ర సచివాలంలో డిప్యూటీ సీఎం, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు, సీఎం పర్యటన నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాలయం చుట్టూ రెండు ప్రాకారాలు, రోడ్డు నిర్మాణానికి అధికారుల వద్ద ఉన్న ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ సమీక్షించారు. ఈనెల 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన, రాములవారి దర్శనం నేపథ్యంలో ఏర్పాట్ల గురించి మంత్రులు సమీక్ష చేశారు. ఇంజనీరింగ్, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రులు సూచించారు.

-రామభక్తుల్లో హర్షాతిరేకాలు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భద్రాచలం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. కానీ అది అమలుకు నోచుకోలేదు. అభివృద్ధి నమూనాలు తయారు చేయించినప్పటికీ, సీఎం కేసీఆర్ ఈ అంశాన్ని పక్కన పెట్టారు. యాదాద్రికే ప్రాధాన్యమిచ్చారు. అప్పుడు మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు సుందర భద్రాద్రికి సంబంధించి అడుగులు వేసినప్పటికీ, త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి ఆనాటి సీఎం కేసీఆర్‌కు వివరించినప్పటికీ అది ఆచరణకు నోచుకోలేదు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రులు ఉభయ ఖమ్మం జిల్లాకు చెందిన వారు కావటం భద్రాద్రి ఆలయ అభివృద్ధి మరోకసారి తెరపైకి రావటం, నిధులు కూడా కేటాయించే అవకాశం ఉండటంతో ఇక భద్రాచలం అభివృద్ధి జరిగి తీరుతుంది అన్న సంకేతాలు వెలువడుతున్నాయి. దీనివట్ల రామభక్తుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమవు తున్నాయి. ఈనెల 11న సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి రాముని దర్శనం కోసం వస్తున్న నేపథ్యంలో సుందర భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి చక్కని శుభవార్తనే సీఎం చెబుతారని అందరూ భావిస్తున్నారు. అదే జరిగితే భద్రాచలం పూర్వ వైభవాన్ని సంతరించుకునే అవకాశం ఉంది. ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీల వ్యవహారంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపితే.. స్థల సమస్య కూడా ఆటంకంగా ఉండదని పలువురు పేర్కొంటున్నారు. ఏదమైనా మన సీత రామస్వామికి మంచి రోజులు వస్తున్నందుకు అందరిలో ఆనందోత్సవాలు వ్యక్తమవుతున్నాయి.

## వివిధ రంగాల్లో మహిళలే బలవంతులు...

(మొదటి పేజీ తరువాయి..)

మహిళా లేకపోతే ప్రపంచం నడవదని అన్నారు. నదులు పేరు మహిళలు పేరునే ఉన్నాయని, మహిళల వద్ద శాంతి సహనం ఉందన్నారు. పురుషుల కంటే మహిళలు బలంగా ఉన్నట్లు చెప్పారు. మహిళలు ఎకనకడ పోటీ పడనదో అక్కడే పోటీ పడుతున్నారని కొనియాడారు. మహిళల్లో మాతృత్వం ఉందన్నారు. మహిళా దినోత్సవం జరిపే అవసరం ఎందుకు వచ్చిందని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రపంచంలో ఉన్న దేశాల్లో కొన్ని కారణాల వల్ల కొంత మందిపై కొన్ని పరిమితులు విధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గన్యా, సిబ్బంది శకుంతల, రమాదేవి, హైందవి, పద్మ, సౌజన్య పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో మహిళా దినోత్సవం

కొత్తగూడెం లీగల్, మార్చి 7 – ప్రభాతవార్త:




జిల్లా కోర్టు భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం మొదటి అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎం.శ్యాంశ్రీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పురుషులు లేని జీవితాన్ని మహిళ ఊహించుకోలేదని, అలాగే మహిళ లేకుండా పురుషుడు సమాన పాత్ర పోషించాలని, అదే విధంగా మహిళ శిశువును జన్మించగానే భారంగా తలపి వడ్లగింజ వేసి చంపేస్తాయి నుంచి స్త్రీని సమాన హోదాతో గౌరవించే స్థాయికి ఎదిగినప్పటికీ మహిళలకు ఇచ్చిన స్వాతంత్ర్యం దుర్వినియోగపర్చరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసెస్ కార్యదర్శి గొల్లపూడి భానుమతి, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత, రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిశ్రీ, మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుదుండ్ర రమేష్‌లు పాల్గొన్నారు.

## మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించండి

**- కలెక్టరేట్ ఎదుట డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టుల ధర్నా**

కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుగుతున్న వేళ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహిళా ఉద్యోగులు, సెకండ్ ఏఎన్ఎంలు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు ధర్నాకు దిగారు. తమ సమస్యలపై గళం విప్పారు. మూడు నెలలుగా వేతనాలు రాకుండా ఉండటం వల్ల మా కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయని, మా గోడు మీకు వినపడటం లేదని అని ప్రశ్నించారు. ఈ నెల 11వ తేదీన జరిగే సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో శిరీషకు వినతి పత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు అరుణకుమారి,డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అనూష, డాక్టర్ శిరీష, డాక్టర్ సౌమ్య, డాక్టర్ మానస, డాక్టర్ ప్రవంతి, ప్రియాంక, పార్వతి, అరుణ, బాల నాగమ్మ, రాములమ్మ, అలేఖ్య, జ్యోతి, పద్మజ, డాక్టర్ మనోజ్, డాక్టర్ వినయ్, డాక్టర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో మహిళ పాత్ర.. అద్వితీయం

(మొదటి పేజీ తరువాయి..)

మరికొందరు. పరిస్థితులన్ని అనుకూలంగా ఉంటే ముందడుగు ఎవరికైనా నల్లేరు మీద నడకే అవుతుంది. కాని మహిళల పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు వివక్షతకు గురవుతూ ద్వితీయ శ్రేణి పౌరులుగా దిగువనున్నారు. ఇక మనదేశం గురించి చెప్పాలంటే ఆడపిల్లె వద్దనుకుంటూ ఆధునిక సాంకేతిక సహకారంతో పుట్టబోయేది ఆడ శిశువేనని తెలుస్తే భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. జనాభాలో స్త్రీ పురుష నిష్పత్తులలో స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గడంతో గగ్గోలు మొదలై ఇప్పుడిప్పుడే ఆడపిల్లలను ఆదరించాలన్న చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు. నిత్యం వేధింపులు, గృహహింసలు, అత్యాచారాలు, హత్యలు వగైరా ఘటనలను ఎదుర్కుంటునే భారతీయ మహిళ వివిధ రంగాలలో తనదైన ముద్రవేస్తూ ముందుకు సాగిపోతున్నారు. అయితే సమానత, సాధికారతలు పొందడమే ప్రస్తుతం ఆమె కర్తవ్యం. దశాబ్దాలు దాటుతున్న చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. మార్చి8 అంతర్జాతీయ మహిళ దినోత్సవం అన్ని రంగాల్లోను పురుషులతో రాణిస్తున్న మహిళల పట్ల వివక్షత కొనసాగుతునే ఉంది. ఈ ఒక్క రోజన్న తమని గుర్తించాలని ఆరాటపడుతు శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది.తెలంగాణ ప్రభుత్వం మహిళ ఉద్యోగులకు అధికారకంగా సెలవు ప్రకటించింది.పెద్ద ఎత్తున మహిళ సదస్సులు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. స్త్రీ లోకం, మహిళ పోరాటానికి నిదర్శనం. అంతర్జాతీయ మహిళ దినోత్సవం వార్ని గుర్తించాలంటూ గళమెత్తిన రోజే మార్చి 8. మొట్టమొదటిగా అమెరికాలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అప్పటి వీరవనితల పోరాటానికి చిహ్నమే ఈ మహిళ దినోత్సవం.ఐక్యరాజ్యసమితి 1975 మార్చి 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. దీన్ని అన్ని దేశాలు అనుసరించాయి. ఏటా సాగిస్తున్న ప్రగతిని నెమరవేసుకుంటూ అసమానతలను గుర్తించి వాటిని పరిరక్షించుకునే దిశగా ముందడుగు వేయడానికి ఒక గొప్ప వేదిక అంతర్జాతీయ మహిళ దినోత్సవం.అద్భుతమైన ఈ సృష్టిలో మొదట నిలిచేది మహిళే. ఇంట్లో పరిగెడుతూ,ఆఫీసులో సతమతమవుతూ, ఆనందాన్ని పంచుతూ ఆమె గురించి మరిచిపోతు జీవిస్తుంది. అందరి ఇష్టాలే తన ఇష్టంగా మార్చుకుంటూ ఇంటిల్లిపాదికి ప్రేమను పంచుతున్న ఆ వనితాలందరికి వందనాలు. మార్చి 8 అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ స్థితిగతులపై "ప్రభాతవార్త" సేకరించిన ప్రముఖ మహిళల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

**మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి**

**మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షురాలు తోటకూరి అంజమ్మ**

సమాజంలో మహిళలకు ఆత్మగౌరవం తోపాటు అన్ని రంగాల్లో ముందుండే విధంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఆత్మ రక్షణలో భాగంగా మహిళలు కరాటే నేర్చుకోవాలి.ఒకప్పుడు మహిళలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురయ్యారు.ఆర్థిక స్వాలంబన సాధించాలి. ప్రభుత్వం మహిళ కోసం పలు రకాల చట్టాలను రూపొందించింది. కాని అవగాహన లేకపోవడం వల్ల మహిళలలో ఒక రకమైన అభద్రత భావం ఇంకా ఉంది. కాబట్టి పోలీసు శాఖ. న్యాయశాఖ తగిన అవగాహన కల్పించి మహిళలకు రక్షణ కల్పించాలి. అన్ని రంగాల్లో జీవించే విధంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. మహిళలను ప్రోత్సహించడం వలన వారు దేనినైనా సాధించగలరు.

**సమాజంలో ఒక ఐకాన్‌లా ఎదగాలి**

**డాక్టర్.జి.పద్మావతి ప్రిన్సిపాల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల**

మహిళా దినోత్సవం అనగానే వేడుకలు కాదు జరుపుకోవాలసింది. మన ముందున్న సహళ్ళను స్వీకరించి వాటిని ఎదుర్కొనే ఆత్మస్థైర్యం ను పెంపొందించుకోవాలి. ఆడపిల్లలు వారిని వారు ఆత్మరక్షణ పెంపొందించుకునే దిశలో ఆలోచించాలి. ఆర్థిక స్వావలంబన, ఉన్నత విద్య, విశాల దృక్పథం, సవాళ్ళను ఎదుర్కొనే ధైర్యం ఎవరికి వారే సంపాదించుకొని సమాజంలో ఐకాన్‌లా ఎదగాలి. ఆడపిల్లల పట్ల ఇంకా వివక్షత వీడలేదు. ఆడశిశు భ్రూణ హత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం వాటిని నివారించే చర్యలు బలోపేతం చేయాలి.

**ధైర్య సాహసలతో ముందుకు సాగాలి**

**ఎన్.అంజలీ**

**సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఉమెన్ స్టేషన్**

సమస్యలు కుంగదీస్తున్నయని భయపడితే జీవితాంతం భయం పీడిస్తుంది. ఆత్మస్థైర్యంతో ఆడపిల్లలు ధైర్యంగా ఎదగాలి. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ,ప్రతి ఒక్కరూ ధీటుగా జీవించాలి. చదువును ఆయుధంగా చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.అప్పుడే సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు వస్తాయి.సమాజంలోని ఎటువంటి సమస్యలైన ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప పిరికి పందలా ఆధైర్య పడవద్దు. కృషి పట్టుదలతో ముందుకు సాగి స్త్రీ శక్తి ని చాటాలి.

**మహిళలు మనోధైర్యంతో ముందడుగు వేయాలి**

**గాజుల భారతి ,రచయిత్రి**

మహిళలు అన్ని రంగాల్లో సమానం అంటున్నారు తప్ప ప్రతి అవకాశాన్ని అడిగి తీసుకో వాల్సిందే. అవకాశం ఎవరో ఇస్తే రాదు.మనలో ప్రతిభ, పట్టుదల ఉంటే అవకాశం అనేది వెతుక్కుంటూ వస్తుంది. ఆడవాళ్ళు ప్రతిసారి వివక్షతకు గురవుతున్నారని మనకు మనమే తక్కువ చేసుకోకూడదు. మగవారితో సమానంగా ఉంటాం. ఒకవేళ శారీరక బలంలో తప్ప మేధాస్సు, చురుకుదనం,సమస్య పరిష్కారంలో మనం ఎప్పుడు ముందంజులో ఉంటాం.ఆడవారు సామాజికంగా ఆర్థికంగా స్వాతంత్ర్యత సంపాదిస్తే మాత్రమే ఈ రోజుల్లో ముందడుగు వేసే పరిస్థితి ఉంది. ఉద్యోగం చేసే మహిళలు అటు ఇంట్లోను కార్యాలయాలలోను రాణించాల్సిన అవసరం ఎంతైన ఉంది. కాబట్టి చిన్న చిన్న విషయాలకు కుంగిపోకుండా మనోధైర్యంతో ముందడుగు వేయాలి. ముఖ్యంగా ఆడపిల్లలు తప్పక చదువుకొని ఉద్యోగం తెచ్చుకొని వారి కాళ్ళపై వారు నిలబడితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నేడు ప్రభుత్వం కూడా అన్ని రకాల సదుపాయాలు అవకాశాలు కల్పిస్తుంది. కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకొని ముందడుగు వేసి అన్నిరంగాలలో రాణించాలి.

**మహిళలు విశాల దృక్పథం అలవరుచుకోవాలి**

**గెల్లా కృష్ణవేణి వాసవీ ఇంటర్నేషనల్**

మహిళలు విశాల దృక్పథం అలవరుచుకోవాలి. స్త్రీ అంటే నిప్పు కణిక ..ఆ కణికతో దీపం పెట్టి వెలుగు నింపాలే కాని దహనకాండ జరపకూడదు. మహిళా దినోత్సవం అనగానే వేడుకల రూపంగా మారిపోతుంది. ఇది ఒక ఎంటం టైన్‌మెంట్ ప్రోగ్రామ్ లాగ సెలెబ్రేట్ చేసుకోవడం కాదు. ఈ రోజున మహిళలుగా మనం ఏమి సాధించాం, ఇంకా ఏమి సాధించాలి. పరిపూర్ణ మహిళలుగా మన బాధ్యతేంటి అనేది గ్రహించాలి. మహిళలుగా మొదట సాటి మహిళలను అర్థం చేసుకోవాలి. సమాజంలో మహిళల పట్ల మహిళలే చూపిస్తున్న వివక్షలను పారద్రోలాలి. ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం కాకుండా మంచి కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో మహిళల పాత్ర కీలకం. ఇక మహిళ తాను ఎదుగుతూ సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్రను పోషించాలి.

## నేడు అభయాంజనేయస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

కార్పొరేషన్, మార్చి7, ప్రభాతవార్త

నగర పాలక సంస్థ పరిధిలోని ముస్తాఫానగర్, శ్రీరామ్‌నగర్, రోడ్‌నెం9లో గల అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పురస్కరించు కొని పూజలు నిర్వహిస్తారు.అదే విధంగా నేడు శివరాత్రి సందర్భంగా ఈ దేవాలయంలో ఉదయం 5గంటల నుండి పంచామృతాభిషేకములు, హోమాలు, అభిషేకాలు నిర్వహించబడునని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి అర్చకులు తెలియజేశారు.

## డ్యూటిలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై మహిళా వీరంగం



క్రైం, మార్చి7, ప్రభాతవార్త:-

విధి నిర్వహణలో డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఓ మహిళ వీరంగం సృష్టించి అసభ్య పదజాలంతో దూషిస్తూ విధులకు అడ్డుపడి నానా హంగామా సృష్టించిన సంఘటన ఇది.సదరు ట్రాఫిక్ డ్యూటి నిర్వహిస్తున్న గుండా రమేష్ ఈ మేరకు త్రిటౌన్‌లో సదరు మహిళపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం కమీషనరేట్ పరిధిలో జూబ్లిక్లబ్ సమీపాన ట్రాఫిక్ పెట్రో కార్‌పై రమేష్ అనే కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నారు.అదే ప్రాంతంలో పద్మ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విధులను అడ్డుకొని వీరంగం సృష్టించింది.క్లబ్ దగ్గర పండ్ల వ్యాపారస్తులు రోడ్డుమీదకు వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్న వారిలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు అందుకున్న నేపథ్యంలో ఇరువురికి సర్దిచెప్పె ప్రయత్నం చేయడం జరిగింది.పండ్ల వ్యాపారస్తులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వ్యాపారం చేసుకోవాలని సూచిస్తున్న కానిస్టేబుల్ మధ్యలో తలదూర్చి ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తించింది.పోలీసులు అర్థరాత్రి రోడ్లమీద టిఫిన్‌బండ్లు, వ్యాపారం చేసుకునే వాళ్ల పండ్లకొట్టు పెట్టుకొనే జీవించే తాము మీకేలా కనిపిస్తున్నామంటూ గట్టిగా కేకలు వేస్తూ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్‌ను నానా బూతులు తిట్టినట్లు బాధితులు కానిస్టేబుల్ రమేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.డ్యూటిలో ఉన్న విధులకు ఆటంకం కలిగించి తనను ఆకారణంగా తిట్టిన పద్మ అనే మహిళపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

తల్లాడ, మార్చి 07, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి ఎంపిటి శ్రీదేవికి, పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్పెషలాఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రమౌళి మహిళల్లో ఆత్మ గౌరవం పెంపొందించడం కోసం సన్మాన కార్యక్రమ నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని కోరారు. స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించి కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, కార్యదర్శి గోరెంట్ల మహేష్, శీలం శ్రీనివాసరెడ్డి, బిల్ కలెక్టర్ మాలిక్, సిబ్బంది యాలాద్రి, చాంద్, యల్లయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.





## శివరాత్రికి ముస్తాబైన శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (అప్పయ్యస్వామి) దేవస్థానం

### నేడు క్రిక్కిరిసే జన సందోహం నడుమ శ్రీ శివపార్వతుల కళ్యాణం..

### భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి...

### ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జిబిషన్

### నేడు మండలంలో శివనామ స్మరణతో మారుమ్రోగనున్న శివాలయాలు...

కల్లూరు, మార్చి 07, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మండలంలోని అన్ని శివాలయాలు నేడు శివనామ స్మరణతో మారుమ్రోగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయాలన్నీ రంగు రంగుల విద్యుద్దీపాల కాంతులతో ముస్తాబుచేశారు. కల్లూరు పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్డులో కొలువైయున్న శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (అప్పయ్యస్వామి) దేవస్థానం శివరాత్రికి ముస్తాబైంది. నేడు ఈ ఆలయానికి పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు దర్శించుకోనున్నారు. కన్నుల పండువగా శ్రీ శివ పార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, మేనేజర్ ఎస్వీడి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా నేడు తెల్లవారుఝామున గం. 3.00లకు మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకములతో ప్రారంభమయి అనంతరం రాత్రి గం. 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వర్లు కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే 9వ తేదీ శనివారం స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు. శనివారం వరకు జరిగే జాతర సందర్భంగా ఎగ్జిబిషన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. అమ్మవారి దేవాలయం నిర్మాణమునకు విరాళాలు ఇచ్చే దాతలు సంప్రదించాలని తెలిపారు. అర్చకులు పి. సురేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగే పూజా కార్యక్రమాలు నిర్వహించనుండగా ధర్మకర్తలు పెద్దబోయిన శివకృష్ణ, బుర్రి లక్ష్మయ్య, ఎనుముల రాము, మూకర నాగమణి, తిరుమలగిరి లక్ష్మయ్య, అబ్బూరి యుగంధర్ తదితరులు జాతరను పర్యవేక్షించనున్నారు.





## చంద్రుగొండ తహసీల్దార్‌గా సంధ్యారాణి

చంద్రుగొండ, మార్చి 7 – ప్రభాతవార్త:



చంద్రుగొండ మండల తహసీల్దార్‌గా బి.సంధ్యారాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. సంధ్యారాణి ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి బదిలీపై చంద్రుగొండ వచ్చారు. నిన్నటి వరకు పనిచేసిన జగదీశ్వరరావు ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంధ్యారాణి మాట్లాడుతూ... భూసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రజలు తనకు సహకరించాలని, కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

## ఖమ్మం తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

చంద్రుగొండ, మార్చి 7 – ప్రభాతవార్త:

పార్లమెంటరీ స్థాయి పార్టీ సమావేశానికి మండల బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఖమ్మం తరలివెళ్లారు. జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## లక్కినేని రామభద్రయ్య మృతి తీరని లోటు

అశ్వారావుపేట రూరల్, మార్చి 7, ప్రభాతవార్త:



ప్రముఖ న్యాయవాది లక్కినేని రామభద్రయ్య మృతి న్యాయవాదులకు తీరని లోటని అశ్వారావుపేట న్యాయవాదులు పేర్కొన్నారు. సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం కోర్టులలో సుదీర్ఘకాలం న్యాయవాదిగా, సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎక్కువ కాలం పనిచేసిన ఆయన వయోభారంతో మరణించారని అన్నారు. 85 సంవత్సరాల వయస్సు గల ఆయన 60 సంవత్సరాలు న్యాయవాద వృత్తిలో ఉండి పలు రకాల సేవలు చేశారని, వేలాది కేసులు వాదించారని, ఆయన వద్ద చాలామంది జూనియర్‌లుగా పనిచేసి నేడు మంచి పొజిషన్‌లో ఉన్నారని అన్నారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో లక్కినేని నరేంద్రబాబు, ఉడతనేని శ్రీనివాసరావు, ముదువు వెంకట రమణ, మారం సతీష్, తుమ్మ రాంబాబు, సంజయ్, ముప్పిడి శ్యామ్ సుధాకర్, అరుణ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ తీగెలు తగిలి పాడిగేదె మృతి



మధిరరూరల్, మార్చి 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జాలిముడి గ్రామంలో పొలాల్లో మేతకు వెళ్లిన ఓ పాడిగేదె విద్యుత్ తీగెలు తగిలి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామంలోని కారుమంచి రవికి చెందిన పాడిగేదె గురువారం ఉదయం పొలాల్లో మేత కోసం వెళ్లగా అక్కడ వేలాడుతున్న విద్యుత్ తీగెలు మృతిచెందింది. పాడిగేదె విలువ రూ.80వేలు ఉంటుందని బాధిత రైతు రవి తెలిపారు. తనకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## లాఅండ్ఆర్డర్ డిసిపిగా ప్రసాదరావు



క్రైం ఖమ్మం, మార్చి7, ప్రభాతవార్త:


ఖమ్మం లా అండ్ ఆర్డర్ డిసిపిగా జి.ప్రసాదరావు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బినగర్ ఎస్‌వోటి అడిషనల్ డిసిపిగా విధులు నిర్వహిస్తున్న ఆయన్ను ప్రభుత్వం ఇటీవల బదిలీచేసింది. బాధ్యతలు చేపట్టిన ప్రసాదరావు మర్యాదపూర్వకం గా పోలీస్‌కమీషనర్ సునీల్‌దత్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## జిల్లా జైలులో బిఆర్ఎస్ నేతల పరామర్శ

నామా,పువ్వాడ సందర్శన

క్రైం ఖమ్మం, మార్చి7, ప్రభాతవార్త:

ఖమ్మంజిల్లా కారాగారాన్ని గురువారం బిఆర్ఎస్ నేతలు సందర్శించారు.జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నటువంటి బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు దేవబత్తిని కిశోర్‌బాబును ములాఖత్ సమయంలో పరామర్శించారు.పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు డిసిసిబి చైర్మన్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య తదితరులు ఉన్నారు.




# నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలి

**-ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త : నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రణాళిక ప్రకారం శిక్షణ పొంది, ఉద్యోగాలు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ యువతీయువకులకు సూచించారు. గురువారం గిరిజన భవనంలో నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు కల్పించే అవగాహన సదస్సుకు ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఆదేశాలను సారం ఆయన పాల్గొని గిరిజన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .. పై చదువులు చదవలేక తాము చదివిన చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాలు కొరకు ధరఖాస్తు చేసుకున్న గిరిజన యువతీ, యువకులు రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ శిక్షణ అందించి



వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐటిడిఏ వైటీసీ ద్వారా గిరిజన యువతి, యువకులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కొరకు అనేక రకాల శిక్షణలు ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఇప్పించడం జరుగుతున్నం దున గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. అనంతరం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుకు సంబంధించిన ఉద్యోగాల కొరకు రైల్వే స్టేషన్ మాస్టర్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సంబంధించిన ఉద్యోగాలకు కోటేశ్వరరావు, రాజారావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులు, వయోపరిమితి, పరీక్ష విధానం, దేహదారుఢ్య పరీక్షలు, మెడికల్ టెస్టులు, ఎస్టీ అభ్యర్థులకు వయో పరిమితి సడలింపు, ప్రణాళిక, పరీక్ష సిలబస్‌లను యువతీ, యువకులకు విపులంగా వివరించారు. ద్వారా అందించే స్టడీ మెటీరియల్, మోడల్ టెస్ట్, అప్డేట్‌లను ఎప్పటికప్పుడు యువతీ, యువకులు ఫాలో అవ్వాలని ఆయన అన్నారు. ఈ జాబ్‌మేళాకు దాదాపు 200ల మంది గిరిజన యువతీ, యువకులు హాజరయ్యారని, వీరిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ కోటేశ్వరరావు, ఏపీవో పోలీసు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రాజారావు, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది సమ్మయ్య, ప్రియాంక, సాయిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయిబాబా వారి స్వర్ణసింహాసనంకు రూ.50వేలు విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీసాయిబాబా వారి ఆలయానికి రూ.50వేల విరాళం సమకూరింది. శ్రీసాయిబాబా వారికి చేయించే స్వర్ణ సింహాసనంకు మారెళ్ళ దుర్గాప్రసాద్‌రాజు, సునీత దంపతులు వారి సోదరుడు రాజు చేతులమీదుగా రూ.50వేల విరాళాన్ని ఆలయ కోశాధికారి కుంచాల రమేష్‌కు అందజేశారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. గురువారం సాయిబాబా వారికి ఉదయం అభిషేకం, అర్చనలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానంలో 1000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిటీస్టైల్ జిమ్ క్రీడాకారులు ఎంపిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 9,10 తేదీలలో హైద్రాబా ద్‌లోని చందానగర్‌లో రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఒక క్రీడాకారిని ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి తెలిపారు. మామిడి భూమిక 74 కేజీల విభాగం, ఎస్.భరత్‌కుమార్ 59 కేజీల విభాగం, ఎం.వంశీ 66 కేజీల విభాగం, వీ.కాశికుమార్ 74 కేజీల విభాగం, మహంతి వెంకటకృష్ణజీ 74 కేజీల విభాగం, గాలి రామ్మోహన్‌రావుకు 105 కేజీల విభాగాల్లో ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా.శివరాకృష్ణప్రసాద్, డా.నరసింహారెడ్డి, పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడాసంఘాల నాయకులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం భద్రాచలం మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కే.సూరిరెడ్డి, పట్టణ ఎస్సై పీ.విజయలక్ష్మి, సఖి అడ్మినిస్ట్రేటర్ శుభశ్రీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మహిళలు నేటి పోటీ ప్రపంచంలో పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, విద్యార్థినిలందరూ కూడా మనోధైర్యంతో ముందుకు వెళ్ళి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే.జాన్‌మిల్టన్, వైస్ ప్రిన్సిపల్ డీ.భద్రయ్య, మహిళా సాధికారిత కో.ఆర్డినేటర్ డా.వీ.రాఘసుమ, మహిళా అధ్యాపకులు ఎన్.నాగసమీరా, ఎన్.హిమజ, రేవతి, ఇతర అధ్యాపకులు నరేందర్‌రెడ్డి, వీరన్న, కామేశ్వరరావు, శ్యామ్‌ప్రసాద్, భవాని, భార్గవి, పావని, పూర్ణిమ, కృష్ణవేణి, కల్పన, సునీత, నవీన, భారతి, శశికళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం టూ హైద్రాబాద్‌కు స్లీపర్ ప్రత్యేక బస్సులు ప్రారంభం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం నుండి హైద్రాబాద్ వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ఆధ్వర్యంలో లహరి సీట్ కం స్లీపర్ నాన్ ఏసీ, అధునాతన హంగులతో కూడిన బస్సులను భద్రాచలం డిపో మేనేజర్ వి.రామారావు గురువారం డిపో నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ .. ఈ బస్సులు ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటలకు భద్రాచలం నుండి బయలుదేరుతుందని, హైద్రాబాద్‌లోని బీహెచ్ఎల్ నుండి ఉదయం 9 గంటల నుండి, రాత్రి 9 గంటల నుండి బయలుదేరి భద్రాచలం వస్తుందని తెలియజేశారు. కావున ప్రయాణికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు సేవలందిస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలకు సమాన హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం లాగానే 2024 సంవత్సరం మార్చి 8వ తేదీన ఇన్స్‌పైర్ ఇన్‌క్లూషన్ పేరున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాలలో పురుషులతో సమానంగా మహిళలకు కల్పించిన స్థానాన్ని బట్టి సమాజం యొక్క ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు, దర్ధబద్ధమైన సమానత్వానికి, ప్రగతికి, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని అన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దాం

**-సీఎంను కలిసేందుకు అఖిలపక్షానికి అవకాశం కల్పించాలి**

**-సీపీయం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం**


భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సీపీయం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశం గద్దం స్వామి అధ్యక్షతన సీపీయం కార్యాలయం నందు జరిగింది. ముందుగా సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు సమస్యలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని బిజెపీ ప్రభుత్వం భద్రాచలంను తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా భద్రాచలం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం రానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్ళేందుకు అఖిలపక్ష బృందానికి అవకాశం కల్పించాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రామాలయం అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు ఇవ్వాలని, ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ చూపాలని, భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని గోదావరి ముంపు నుండి భద్రాచలానికి శాశ్వత ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపట్టాలని, రామాలయం ట్రస్ట్‌బోర్డును ఏర్పాటు చేయాలని, భద్రాచలం గ్రామపంచాయతీనా, మున్సిపాలిటీనా స్పష్టత ఇవ్వాలని తదితర తీర్మానాలను రౌండ్ టేబుల్ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సీపీయం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బినేని శ్రీనివాస్, సీపీఐ పట్టణ నాయకుడు మారెడ్డి శివాజీ, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకుడు కొండా చరణ్, పూనెం వీరభద్రం, దాసరి శేఖర్, ముద్దా పిచ్చయ్య, సలీం, జిందా, బీ.వెంకటరెడ్డి, ఎం.వీ.ఎస్.నారాయణ, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, ఎన్.నాగరాజు, అజయ్‌కుమార్, రవీంద్ర, శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మధిరరూరల్, మార్చి 7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిఫ్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగలక్ష్మీతోపాటు, కోర్టులో పనిచేస్తున్న సిబ్బంది దివి హనీషా, సరయు, భావన, శ్రావణి, వందన, అనూష, దివ్య, భారతమ్మ, మహిళా న్యాయవాది తూములూరి సంధ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ కార్తీకరెడ్డి, ఏపీపీ జె.భద్రయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కూడా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సుజనదోరతి మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను, స్త్రీ విద్య ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్.శాస్త్రీ, వైస్‌ప్రిన్సిపాల్ కె.రవికుమార్, ఎన్ఎస్ఎస్ పీవో పి.సుజాత, అధ్యాపకులు జి.అరుణ, కె.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, షేక్.అఫ్రోజ్, పుణ్యవతి, నాగలక్ష్మీ పాల్గొన్నారు. అలాగే దెందుకూరు గ్రామంలో మహిళలకు ముగ్గులు, మెహందీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేమిరెడ్డి అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మువ్వా వెంకటేశ్వర్‌రావు, వినోదరావు, రమ, గ్రామదీపికలు, మహిళలు పాల్గొన్నారు.




## మధిర గ్రంథాలయానికి రూ.మూడులక్షల విలువైన పుస్తకాల వితరణ



**మధిరరూరల్, మార్చి 7, ప్రభాతవార్త:** మధిరలోని గ్రంథాలయానికి హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ రూ.3లక్షల విలువైన పుస్తకాలను వితరణ చేశారు. గురువారం అత్యంత విలువైన ఈ పుస్తకాలను ఓ దినపత్రిక విలేకరి కొంగర మురళీ, హైదరాబాద్ వీఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ లైబ్రేరియన్ మచ్చా మణికుమార్ ద్వారా మధిర గ్రంథాయల లైబ్రరీ నాగలక్ష్మీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీవీఎం పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కోనా ధనికుమార్,మునుగోటి వెంకటేశ్వర్లు,జగదీష్ పాల్గొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్ పథకంపై కాంగ్రెస్ నాయకుల నిరసన

**మధిరరూరల్, మార్చి 7, ప్రభాతవార్త:** బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా బీజేపీ ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటుందని ఆరోపిస్తూ గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుడిగా ఉన్న అధికార బీజేపీ సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. 2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి దాతలు సమర్పించిన బాండ్లను రాజకీయ పార్టీలు సమిష్టిగా రూ.12వేల కోట్లకుపైగా అందుకోగా, బీజేపీ ఒక్కటే రూ.26,566.11కోట్లను అందుకుందన్నారు. ఎస్‌బీఐ బ్యాంకు వెంటనే ఎలక్టోరల్ బాండ్లలో బీజేపీ ప్రభుత్వం ఎంత దాచిందనేది ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, మునిసిపల్ కౌన్సిలర్లు కోనా ధనికుమార్, మునుగోటి



వెంకటేశ్వరరావు, నాయకులు బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్, కోరంపల్లి చంటి, షేక్.జహంగీర్, చిలివేరు బుచ్చిరామయ్య, బొమ్మకంటి హరిబాబు, మువ్వా వెంకయ్యబాబు, వత్తేపురపు సంగయ్య, పారుపల్లి విజయ్‌కుమార్, నిడమానూరి వంశీకృష్ణ, మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున, టీవీరెడ్డి, బాలునాయక్, మిరియాల కాశీవిశ్వేశ్వరరావు, యన్నం కోటేశ్వరరావు, బిట్రా ఉద్దండయ్య, షేక్.బాజీ, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, కోట డేవిడ్, మోదుగు బాబు, యర్రగుంట రమేష్, మహ్మద్ రహీం, పుట్టా పుల్లారావు, దూదేకుల జానీ, కర్నాటి రామారావు పాల్గొన్నారు.

## 11న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



**మధిరరూరల్, మార్చి 7, ప్రభాతవార్త:** మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంఈవో కార్యాలయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో కార్యాలయంలో తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకుడు శీలం నర్సింహారావు మాట్లాడుతూ మధిర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంట వండి వడ్డిస్తున్న కార్మికులకు బిల్లులు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ గౌరవ వేతనం చెల్లించాలని, పాఠశాలల్లో వంటకు అవసరమైన అన్ని సరుకులు, వంట పాత్రలు, మౌళిక సౌకర్యాలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 11న ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పడకంటి మురళీ, వట్రాణపు మధు, కార్మికులు కృష్ణకుమారి, చిన్ని, రమాదేవి, ఫర్హానాబేగం పాల్గొన్నారు.

## రాజకీయపార్టీలు ఆదివాసీలకే టికెట్ కేటాయించాలి



**గుండాల, ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలన్నీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ టికెట్‌ను ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు కొడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గుండాల మండలం వేపలగడ్డ గ్రామంలో ఆదివాసీ ప్రజలకు, యువతకు ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపార్టీలన్నీ ఆదివాసీలకు టికెట్ కేటాయించక మోసం చేస్తున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌ను ఆదివాసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీచైర్మెన్ చందా లింగయ్యకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 11వ తేదీన చందా లింగయ్యకే టికెట్ కేటాయించాలని టిపిసిసి భవన్‌కు వెళ్లి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆదివాసీ సంఘాలు, సమాజం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు, వజ్జ నర్సింహారావు, చందా నాగేశ్వర్‌రావు, రాంగోపాల్, ఈసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజు సన్మానసభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రాజ్య సభ సభ్యుడిగా రెండవసారి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఖమ్మంలోని గాయత్రి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఇల్లెందు భారాస శ్రేణులు తరలి వెళ్లారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, జిల్లా నాయకులు మడత వెంకట్‌గౌడ్, సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, జేకే.శ్రీను,, తెబొగకానం నాయకులు ఎస్.రంగనాథ్, పట్టణ, మండల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు భారీగా వాహన శ్రేణిలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో వద్దిరాజు రవిచంద్ర తిరిగి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన లబ్ధిదారులకు జీరో బిల్లులు అందజేయటం జరుగుతుంది

ఏడీఈ ఎం.అనురాధ



**మధిరరూరల్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులందరికి జీరో బిల్లులు అందజేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈడీ ఎం.అనురాధ తెలిపారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ఉండి 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగానికి జీరో బిల్లు పొందని వినియోగదారులు తక్షణమే మునిసిపాలిటీ ఆఫీసులో, అదేవిధంగా మధిర, ఎర్రుపాలెం గ్రామీణ వినియోగదారులు ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హెల్ప్‌డెస్క్ నందు తగు సమాచారం అందజేసి ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. వారికి కూడా ఈనెల నుంచి జీరో బిల్లు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా మధిర, ఎర్రుపాలెం మండలాల్లో మొత్తం 20,263మంది లబ్ధిదారులను గుర్తించటం జరిగిందన్నారు. ఇప్పటివరకు సబ్‌డివిజన్ పరిధిలో 6,313మందికి సబ్సిడీ రూపంలో జీరో బిల్లులు అందజేశామని వివరించారు.

# హింసలేని మహిళా అభ్యుదయ సమాజం కోసం పోరాడుదాం

**ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త 7:** మహిళా దినోత్సవం నాడు మాత్రమే అన్ని రకాల కార్యక్రమాలు గుర్తుకు వచ్చి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతామంటు గొప్పలు చెప్పకుండా ఆచరణలో పెట్టి వాటిని అమలు చేసిన రోజే నిజమైన మహిళా దినోత్సం జరుపుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలారపు పద్మ అన్నారు.గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారిక విభాగ కన్వీనర్ బి సరిత నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లింగ విబేధం లేకుండా విద్యారలందరు వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణం నడుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామచంద్ర మిషన్ ఆర్ట్ ఫుల్‌నెస్ జిల్లా ప్రోగ్రామింగ్ అధికారిని మాధురి, వాగంటి కృష్ణమూరి తదితరులు పాల్గొన్నారు.



## కోలిండియా బోర్డాఫ్ ట్రస్టీల గ్రీవెన్స్ రీడ్రస్సల్ కమిటీ సమావేశం

**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:** భువనేశ్వర్‌లోని మే ఫెయిర్ హోటల్‌లో సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ కోలిండియా బోర్డాఫ్ ట్రస్టీల గ్రివెన్స్ రీడ్రస్సల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏబీకేఎంఎస్ బీఎంఎస్ తరపున మాధవనాయ్, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యులు హాజరయ్యారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యులు ఎంపానల్‌లో లేనటువంటి హాస్పిటల్‌లో ఎమర్జెన్సీగా ట్రీట్‌మెంట్ తీసుకుంటే వాటి బిల్స్ సీజీహెచ్ టారీఫ్ ప్రకారం చెల్లించాలని, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యులు లైఫన సర్టిఫికెట్ జీవన్ ప్రమాన్ ద్వారా తీసుకొని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంసీఎల్ ప్రతినిధి మాధవ్‌నాయక్, పవన్‌కుమార్, ముగ్గురు ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.










## సకాలంలో వడ్డీ చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ పొందండి

**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:** సకాలంలో వడ్డీ చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ పొందాలని కొత్తగూడెం సొసైటీ ఛైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు తీసుకున్న పంట రుణాలకు సంబంధించిన వడ్డీని చెల్లించాలని, లేని యెడల ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీలకు, ప్రభుత్వం రుణమాఫీ అనర్హులు, మార్చి నెల లోపు వడ్డీ చెల్లించిన రైతులకు 7 శాతం వడ్డీ మాత్రమే వడ్డీ చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మార్చి నెల దాటితే వాయిదా మీరి అప్పు మొత్తానికి అపరాదవడ్డీతో కలిపి 14 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుందని, కావున వెంటనే పంట రుణాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కూచిపూడి జగన్, సొసైటీ డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, బండి అమృతరావు, గుగులోత్ చందర్, కర్నాటకపు రాంచందర్‌రావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, గుగులోత్ విజయ, కంటెం సత్యనారాయణ, సొసైటీ సెక్రటరీ పండ్ల సారయ్యలు పాల్గొన్నారు.



## నూతన పద్ధతులతో అధిక లాభాలు

### వ్యవసాయ రంగంలో ఆధునిక విజ్ఞానాన్ని జోడిస్తే మెరుగైన ఫలితఆలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలోకి వచ్చి నూతన పద్ధతులను అవలంభిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని పొందేందుకు వీలుంటుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. త్రీ ఇంక్లైన్ కేవీకేలో గురువారం ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో అధునాతన పరిజ్ఞానాన్ని జోడిస్తే ఆశించిన ఫలితాలు దక్కుతాయని అన్నారు. ప్రస్తుతం అధునాతనమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, వాటి ద్వారా పెట్టుబడితో పాటు సమయం ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బాబురావు, సూర్యనారాయణ, వెంకటరావు, దామోదర్‌రెడినడ, వీరహన్మంతరావులు పాల్గొన్నారు.







## ఇసుక ర్యాంపు ఏర్పాటు గృహ యజమానులకు ఊరట

### సాటివారిగూడెంలో ఇసుక ర్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 – ప్రభాతవార్త:** సుధీర్ఘ కాలం తర్వాత కొత్తగూడెం కేంద్రంలో ఇసుక ర్యాంపును ప్రారంభించుకోవడం వల్ల గృహ యజమానులకు ఊరట లభిస్తుందని, ప్రభుత్వ అభివృదినద పనులు సైతం వేగవంతంగా జరుగుతాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని చాతకొండ పరిధిలో ఉన్న సాటివారిగూడెంలో మన ఇసుక మన వాహనం పేరుతో ఏర్పాటు చేరసిన ఇసుక ర్యాంపును ఆయన ప్రారంభించారు. ఇంటి నిర్మాణాలకు ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల నియోజకవర్గ కేంద్రంతో పాటు పరిసర గ్రామాల గృహ యజమానులకు తీవ్ర ఇబ్బందులు పడటాన్ని గుర్తించి ఇసుక ర్యాంపును ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణ, ఎంపీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శివాని, ఎస్ఆర్‌వో రాము, ఎంపీపీ సోనా, ఎంపీటీసీ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర కాలేజీలో ముగిసిన బ్యూటీషియన్ శిక్షణ



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 – ప్రభాతవార్త:** శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన బ్యూటీషియన్ కోర్సు శిక్షనా తరగతుల గురువారంతో ముగిశ్శాయిన ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఈడీ సెల్ కన్వీనర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ శిక్షనా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హవీలా పాల్గొని విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందించారు. అధ్యాపకులు మాధవి, రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సుష్మిత, మధు, సునీత, శ్రీలత, అందని పాల్గొన్నారు.

## ఎదుగుదాం ఎదగనిద్దాం... తోట దేవీప్రసన్న


**కొత్తగూడెం/చుంచుపల్లి, మార్చి 7 – ప్రభాతవార్త:** మండల మహిళా కాంనరగెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అనీత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్న మహిళలను, అదే విధంగా ఆశా వర్కర్లను, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. చీ

ఈ కార్యక్రమంలో బోడా దివ్య, కల్యాణి, శ్రీలక్ష్మి, సుశీల, వెంకటలక్ష్మి, యశోద, సరోజ, ఆదిలక్ష్మి, తిరుమల, పద్మ పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయంలో మహిళా దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 – ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా అధికారులను సన్మానించారు. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తామో అక్కడ సస్యశ్యామలంగా ఉంటుందని, ఎన్ని బాధలొచ్చినా తను ఏ మాత్రం భయపడకుండా స్త్రీ ఒక అమ్మాగా, అక్కగా, చెల్లిగా, భార్యగా తన బాధ్యతలను నెరవేరుస్తూ ప్రేమను పంచుతుందన్నారు. మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ, ఎంపీడీవో సూపరింటెండెంట్, ఎంపీటీసీ గోవిందు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 7 – ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలకు, పోలీస్‌శాఖ, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు జిల్లా పోలీస్‌శాఖ తరపున ఎస్పీ రోహిత్‌రాజు మహిళా దినోత్సవ శుభాకాంటలు తెలిపారు. లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేదింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రతీ సంవత్సరం లాగానే 2024 సంవత్సరం మార్చి 8వ తేదీన ఇన్‌స్పైర్ ఇంక్లూషన్ పేరుతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్





**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**
మహిళలు సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో ముందుండాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళలను శాలువకప్పి సత్కరించారు. మహిళలకు నరేంద్రమోడీ ప్రభుత్వం అగ్రస్థానం ఇచ్చిందని, కేంద్ర మంత్రివర్గంలో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నియమించి మహిళలకు పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, ఎంపీటీసీ స్వాతి, భానుమతి, కనకరత్నం, రూబీ ఇందిరా, విజయలక్ష్మీ, సరస్వతి, విజయలక్ష్మీ, స్వప్న, చింతలచెర్వు శ్రీనివాసరావు, గొడుగు శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు అభివృద్ధికి విద్య ప్రధానమైందని, విద్యావంతురాలు అయి అన్ని రంగాల్లో తన శక్తి సామర్థ్యాలు నిరూపించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. మహిళలపై ఎటువంటి దాడులుజరగకుండా ఉండేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని మహిళలు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన

## ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

**జూలూరుపాడు, మార్చి 7 – ప్రభాతవార్త:**
మండలంలో గురువారం వైరాఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి డివైడర్‌పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ని ప్రారంభించారు. జూలూరుపాడులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డుకు ఎంపీడీవో కార్యాలయం వదనద రూ.10 లక్షల సీసీ రోడ్డుకు పడమటి నర్సాపురంలో రూ.5 లక్షల రోడ్డు పనులకు, పాపకొల్లులో రూ.8 లక్షల రోడ్డు పనులకు, అన్నారుపాడులో 8 లక్షల రోడ్డు పనులకు, సాయిరాంతండాలో సైడ్‌డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సనర్మానించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూధన్‌రావు, ఎంపీడీవో కరుణాకర్‌రెడినడ, తహసీల్దార్ స్వాతిబిందు, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సునీత పాల్గొన్నారు.



# ఏరియా జీఎంను కలిసిన జెడ్పీ చైర్మన్



**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజును జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరనరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జెడ్పీ వైస్ చైర్మన్, ఐఎన్టఈయూసీ నాయకులు మరానయద పూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

# బొల్లేపల్లి లక్ష్మీనారాయణ మృతికి బార్ సంతాపం



**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**
ప్రముఖ న్యాయవాది, అభ్యుదయ వాది, వామపక్ష అభిమాని బొల్లేపల్లి లక్ష్మీనారాయణ మృతికి బార్ అసోసియేషన్ తరపున నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో బార్ అధ్యక్షుడు రమేషకుమార్ మక్కడ్, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, పిట్టల రామారావు, ఉదయభాస్కర్‌రావు, పుల్లయ్య, విజయ్‌కుమార్, రామచంద్రారెడినడ, అనుబ్రోలు రాంప్రసాదరావు, పద్మనాభరావు, అరికాల రవికుమార్, గడిదేశి కాంతయ్య, భాగం మాధవరావులు ఉన్నారు. శ్రీనగర్‌కాలనీలో ఉన్న ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

# సేవాసమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా సత్తుపల్లిలోని సేవా సభ్యులకు, లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలను సింగరేని ఆధ్వర్యంలో నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షురాలు మధురవాణి షాలెంరాజు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లిలోని సేవా సభ్యులకు పీవీ నరసింహారావు కాలనీలో, లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని రవీందర్, దేవదాస్, సాగర్‌లు పాల్గొన్నారు.

# ఎంపీ నామాను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 – ప్రభాతవార్త:**
ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రెండవసారి అవకాశం దక్కించుకున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావును బీఆర్ఎస్ మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, కనుకుంట్ల శ్రీనివాస్, పోస్టాఫీస్ వాసు, మున్న, ఈశ్వర్, బుడ్డి పాల్గొన్నారు.




# ఈఎంఆర్ఐ గ్రీన్ ఎర్త్ సర్వీసెస్‌లో ఉద్యోగ నియామకాలు

**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**
ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో ఎమర్జెన్సీ మెడకిల్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. ఆసక్తి ఉన్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 9వ తేదీన భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఈఎంటీకి కావాల్సిన విద్యార్హతలు... బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, బీఎస్సీ ఎంఎల్‌టీ, బీఫార్మసీ చేసిన వారు అర్హులని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ భూమా నాగేందర్‌లు తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# జెడ్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవం



**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:**
కమీషనర్ పంచాయతీరాజ్ హైదరాబాద్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సంబురాలు జరుపుకున్నారు. మహిళ లేనిదే ఈ సమాజం లేదని, మహిళ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ సుఖశాంతులు వర్ధిల్లుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, ఎంపీపీ బదావత్ శాంతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు ఆహ్వానపత్రం అందజేత



**జూలూరుపాడు, మార్చి 7 – ప్రభాతవార్త:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాపకొల్లు గ్రామంలోని ఉమాసోమలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం జరగనున్న ప్రత్యేక కార్యక్రమాల్లో, శివపార్వతుల కల్యాణంలో పాల్గొనాలని కోరుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ఆహ్వాన పత్రికను శివాలయం చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు అందజేశారు. సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, లచ్చు నాయక్, మాడుగుల నాగరాజు, నవీన్ రాథోడ్, గోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ విస్తరణ పనులకు శంకుస్థాపన

**చంద్రుగొండ, మార్చి 7 – ప్రభాతవార్త:**
మండలంలోని రావికంపాడు గ్రామంలో తాగునీటి సరఫరా పైప్‌లైన్ విస్తరణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని కొన్ని వీధులకు తాగునీటి ఇబ్బందులు ఉన్న విషయాన్ని ఎమ్మెలేనయ జారె ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. రూ.4 లక్షల నిధులు మంజూరుకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో పనులకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోగినబోయిన కోటేశ్వరరావు, కుక్కల ముత్యాలరావు, సతీష్, సైదులు, బానోత్ కిషన్‌లు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## సింగరేణి మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

**సత్తుపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గెస్ట్ హౌస్‌లో గురువారం ఘనంగా జరిగాయి. సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎం. మధుం వాణి షాలెం రాజు అధ్యక్షతన జేవీఆర్ గెస్ట్ హౌస్ క్యాంపస్‌లో నిర్వహించగా, ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్త్రీలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిం చినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె



అన్నారు. అదే విధంగా మహిళలు నచ్చిన రంగాన్ని ఎంచుకొని పట్టుదలతో లక్ష్యాలను సాధిస్తూ పేదలకు సాధ్యమైనంత వరకు సహాయ పడాలని లేడీస్ క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే డా. రాఘమయి సూచించారు. సమాజంలో స్త్రీలపై అనేక రకాలుగా వేధింపులు జరుగుతున్నాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి బి. అరుణ కుమారి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ షేక్. ఆయేషా షరీఫ్ అన్నారు. ప్రతి స్త్రీ ఉన్నత విద్యను అభ్యసించి చట్టాల గురించి న్యాయం గురించి తెలుసుకోవాలని వారు మహిళలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు మెజిస్ట్రేట్‌లను లేడీస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి, ఇందిరాదేవి వెంకటాచారి, భవానీ రవీంధర్, దుర్గ, షేక్.తామీస్సిన్ బాషా, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి తదితరులు పాల్గొన్నారు.





# నామాను గెలిపించి కెసిఆర్‌కు బహుమతిగా ఇద్దాం

**బిఆర్ఎస్‌పై కోపాన్ని రైతులపై చూపొద్దు**
**ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో నేతలు**
**మీ అందరి బలం చూసుకునే మళ్లీ బరిలో నిలిచా : నామా**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా తరుపున నామ నాగేశ్వరరావును మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని ఆ పార్టీ మాజీ మంత్రి మాజీ శాసన సభ్యులు ముఖ్య నాయకులు పిలుపు నిచ్చారు.ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు పోటీ చేయాలని తామంతా తీర్మానించినప్పుడు కేసీఆర్ నామ పేరును ఖరారు చేశారని నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో 9 అసెంబ్లీ స్థానాల్లో ఓటమి పాలైనప్పటికి పార్టీ ఆదేశించినందున ఖమ్మం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేసిన సరే రంగంలో నిలబడి పోరాడతానని నామ చెప్పిన మాట ఆయన పట్టుదలకు నిదర్శనమని నేతలు పేర్కొన్నారు.గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు అధ్యక్షతన జరిగిన ఖమ్మం పార్లమెంటు స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ప్రస్తుత ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మీ అందరూ పూర్తి సహకారాలు అందించి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో 9స్థానాల్లో పార్టీ ఓడిపోయినప్పటికి ఈ ఎన్నికల్లో సత్తా చూపించి కేసీఆర్‌కు జిల్లా తరుపున ధైర్యాన్నిద్దాం అండగా నిలుద్దామని ఆయన అన్నారు.పార్లమెంట్ సభ్యుడిగా ఖమ్మం జిల్లా ప్రజల వాణిని తెలంగాణ ప్రజల వాణిని కేసీఆర్ నిర్దేశిత్వంలో శ్రీమేరకు పార్లమెంట్‌లో వినిపించానని నామ పేర్కొన్నారు.గెలుపోటములు సహజమని గతంలో అనేక మంది మహామహులు ఓడి గెలిచారని గుర్తు చేశారు.తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ గడిచిన పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు తీయించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో తనను లక్షా25వేల భారీ మెజార్టీతో గెలిపించిన అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

**-మాపై కోపం రైతులపై చూపొద్దు మాజీ మంత్రి -**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెడుతున్నామని అయినా పర్వాలేదు మా పార్టీపై కోపాన్ని రైతులపై చూపించవద్దని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కాంగ్రెస్ సర్కార్‌కు విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరంలోని ఒక భాగమైన మేడిగడ్డ బ్యారేజి కొద్దిగా డ్యామేజి అయితే దాన్ని సరిచేయాల్సింది పోయి అలాగే ఉంచి వచ్చే వర్షాకాలంలో బ్యారేజి కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. అలా జరిగితే రైతులు తీవ్రంగా దెబ్బతింటారని ఆయన అన్నారు.ఓటమి నైరాశ్యం నుంచి బయటకు రావాలని రెట్టింపు ఉత్సాహంతో పనిచే యాలని పిలుపునిచ్చారు.నామ నాగేశ్వరరావును గెలిపించడం ద్వారా తెలంగాణలో బిఆర్ఎస్ విజయం వైపు పయనిస్తుందనే సంకేతాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

**అధినేత రుణం తీర్చుకుంటాం- వద్దిరాజు రవిచంద్ర**

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని రెండవసారి రాజ్యసభకు ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర అన్నారు.పార్టీ ఓటమి చెంది యున్న సమయంలో ఒక్క రాజ్యసభ సీటు అవకాశం ఉండగా వందల మంది ముఖ్య నాయకులు ఉన్నప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ ఒక్క సీటును బిసిబిడ్డ అయిన తనకు ఇచ్చిన ఘనత కెసిఆర్‌దే అని అన్నారు.అందుకే అటువంటి నిబద్ధత కలిగిన నాయకుడు కోసం పార్టీ కోసం మనమంతా సైనికుల్లా పనిచేద్దామని నామ నాగేశ్వరరావును గెలిపించి అధినేతకు కృతజ్ఞతలు చెబుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లోను నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి నామ నాగేశ్వరరావును గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, బానోత్ మదన్‌లాల్, చంద్రావతి,బొమ్మెర రామ్మూర్తి తదితరులు ప్రసంగించారు.

**- సభలో కలకలం రేపిన బొమ్మెర రగడ-**

సభ నడుస్తుండగా తెలంగాణ కోసం కొట్లాడి జైళ్లకు వెళ్లిన నాయకుడు ఉప్పల వెంకట రమణ మాట్లాడతారు అని సభాధ్యక్షుడు అనగానే వెంకట్‌రమణ ప్రసంగిస్తుండగా బొమ్మెర రామ్మూర్తి హఠాత్తుగా జనంలో నుంచి లేచి వేదిక ముందుకు వచ్చి ఎవ్వడు తెలంగాణ కోసం కొట్లాడింది నువ్వు కాదు మాట్లాడటం ఆపైయి అంటూ వెంకట్ రమణ ప్రసంగాన్ని అడ్డుకొని నిజమైన ఉద్యమకారులను ఇంకెన్నాళ్లు అవమానపరుస్తారు ఇలాంటి కుళ్ల రాజకీయాల వల్లే ఖమ్మంలో మంత్రి కూడా ఓడిపోయారు. ఇంకా ఈ కుళ్ల రాజకీయాలు నడిపిస్తారా అంటూ తీవ్ర స్వరంతో ఘాటు విమర్శలు చేశారు. దాంతో మదన్‌లాల్ క్రిందకు వచ్చి రామూ ర్తిని వేదిక మీదకు తీసుకువచ్చారు. ప్రసంగించవలసిందిగా కోరుతూ వద్దిరాజు రవి చంద్ర ఆయనకు సర్దిచెప్పిన తర్వాత గొడవ సర్దుమణిగింది. బొమ్మెర విమర్శలకు మద్దతుగా సభికుల నుంచి రామ్మూర్తి చెప్పేది నిజమే అంటూ కేకలు వేశారు.



# కమిషనర్ ఆదేశాలు లేకుండా నీళ్లు విడుదల చేయద్దు

## షెడ్యూల్ ప్రకారమే డివిజన్లలో నీళ్లు వదలాలి-కెఎంసి కమిషనర్

**కార్పొరేషన్, మార్చి7, ప్రభాతవార్త:-** దానవాయిగూడెంలో గల ఫిల్టర్‌బెడ్‌లో మున్సిపల్ కమీషనర్ వాటర్ సప్లయిపై లైన్‌మెన్‌లతో గురువారం సమీక్ష నిర్వహించారు.వాటర్ సప్లయి లైన్‌మెన్‌లు ఎవరైనా కమీషనర్ ఆదేశాలు లేకుండా ఇష్టారీతిన నీళ్లు విడుదల చేయరాదని తప్పకుండా కమీషనర్ ఆదేశాలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు.నీళ్లు డివిజన్ వారిగా వదలటానికి షెడ్యూల్ తయారు చేసి ఆ షెడ్యూల్ ప్రకారమే నీళ్లు వదలాలని సంబంధిత లైన్‌మెన్‌లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఎస్ఈ ఈఈ డిఇ ఏఈ వర్క్ ఇన్‌స్పెక్టర్లతో కమీషనర్ మాట్లాడుతూ ఏ డివిజన్‌లో అయినా వాటర్ సప్లయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో హ్యాండ్‌వర్స్ అండ్ పవర్‌బోర్స్ ఎన్ని ఉన్నాయని ఎన్ని రిపేర్‌లో ఉన్నాయని ఇప్పటి వరకు ఎన్ని రిపేర్లు చేశారని అడిగి తెలుసుకున్నారు.మిగతాబోర్లు అన్ని కూడా త్వరగా వినియోగించుకునేలా రిపేర్ చేయించాలని అధికారులను ఆదేశించారు.ఏ డివిజన్‌లో అయితే వాటర్ సప్లయి ఇబ్బందిగా ఉందో తెలుసుకొని అక్కడ వాటర్ సప్లయికి కావాల్సినటు వంటి బోర్లను ఉపయోగించుకోవాలని సూచించారు.ఏమైనా బోర్లు రిపేర్లు ఉన్నా ఈ రెండు రోజుల్లో మరమ్మత్తులు చేయించాలని వాటర్ సప్లయికి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.రమణగుట్ట కెసిఆర్ టవర్స్ వైఎస్ఆర్‌నగర్,ఎల్‌బినగర్ వంటి ప్రదేశాల్లో నీటి కొరత ఉండే అవకాశం ఉన్నందున అక్కడికి దగ్గరలో ఉన్నటువంటి బోర్లు ఉన్నాయో వాటిని వినియోగించుకుని నీటి కొరత రాకుండా చూడాలన్నారు.గుట్టల ప్రదేశాల్లో బోర్లు పడకుండా నీటి కొరత ఉంటే ప్రక్కన కొంచెం దూరంలో ఉన్నటువంటి బోర్లను వినియోగించుకుని నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ మూడు నెలలు నీళ్లు వదిలేటప్పుడు షెడ్యూల్ ప్రకారం వదిలి ఖమ్మంలోని అన్ని డివిజన్‌లోకి నీరు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.దానవాయిగూడెం ఫిల్టర్‌బెట్‌లో ప్రతి రోజు ఒక డిఈ, ఏఈ, ఈఈ పర్యవేక్షణలో ఉండి డివిజన్‌లోకి నీరు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఈ,ఈఈ, ఏఈ వర్క్ఇన్‌స్పెక్టర్స్, లైన్‌మెన్‌లు పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

## - నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 - ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని గ్రామీణ రహదా రులకు మహర్దశ రాబోతుందని, వివిధ పథకాలతో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని రేగళ్ల, మైలారం, బంగారుచెలక, చంద్రాల గూడెం తదితర గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ప్రజలకు మౌలిక వసతులు, పెండింగ్ సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు



ఎన్ఆర్ఈజీఎస్, డీఎంఎఫ్, సీఆర్ఆర్ తదితర పథకాల కింద రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలో సుమారు రూ.4 కోట్లకు పైగా నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎంపీపీ భూక్యా సోనా, తహసీల్దార్ వరప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వెంకటస్వామి, ఎంపీటీసీ సునావత్ గోవిందు, సలిగంటి శ్రీనివాస్, వారునడ కొనినసలర్లు జమలయ్య, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



## - పోలీస్‌శాఖలో పనిచేసే మహిళా ఉద్యోగుల పనితీరుపై ప్రశంసనీయం : జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 7 - ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎస్పీ, జిల్లా పోలీస్‌శాఖలో పనిచేస్తున్న మహిళా పోలీసులను, సిబ్బందిని సన్మానించారు. శాలువలు కప్పి సత్కరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం



పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది తమ కుటుంబాన్ని పిల్లలను చూసుకుంటూ తమ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగాలు చేసే మహిళలు తమ పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవడంలో ఖచ్చితమైన అవగాహన, ప్రణాళికలు కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, కార్యాలయ సూపరిం టెండెంట్ సత్యవతి, షీటీం ఇంచార్జి ఆర్ఎస్సై రమాదేవి, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

# మోరంపూడి పుల్లారావు మరణం సీపీఎంకి తీరని లోటు

## నివాళులు అర్పించిన సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



ఖమ్మం,మార్చి7, (ప్రభాతవార్త):- సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి టౌన్ పరిధిలో గల సిద్దారం గ్రామానికి చెందిన సిపియం పార్టీ సీనియర్ నాయకులు మోరంపూడి పుల్లారావు అకాల మరణం పార్టీకి తీరని లోటని సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.గురువారం ఖమ్మంనగరంలోని మమత కాలేజికి పుల్లారావు పార్థీవ దేహాన్ని అప్పజెప్పారు.మమత కాలేజిలో పుల్లారావు మృతదేహాన్ని సందర్శించిన తమ్మినేని పూలమాలతో నివాళులర్పించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుల్లారావు యువజన ఉద్యమంలో 90వదశకంలో కీలక పాత్ర పోషిస్తూ యువజన సంఘం డివిజన్ కార్యదర్శిగా అంచలంచెలుగా ఎదిగి సత్తుపల్లి పార్టీ డివిజన్ కార్యదర్శిగా పనిచేశారని గుర్తుచేశారు. నిరంతరం ప్రజల మధ్యనే వుంటూ,పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంఘాల నిర్మాణాన్ని చేపడుతూ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా,అనంతరం కొత్తగూడెం జిల్లా మొదటి సభలో జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికై అనేక ఉద్యమాలు నిర్మించారని,యువజన ఉద్యమంలో పార్టీ పోరాటాల్లో కీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొంటూ సాగుభూమి పోరాటాలు నిర్వహించిన చరిత్ర పుల్లారావుకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు.ఆనాడు భూస్వాముల వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల సమయంలో పార్టీపై నిర్బందాలు ఉన్న కాలంలో అనక సమస్యలు ఎదుర్కొంటు,పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా పుల్లారావు నిలిచి పోతారని కొనియాడారు. మృతదేహనిన సందర్శించి నివాళులర్పి ంచిన వారిలో సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటి సభ్యులు బండి పద్మ,బందారు రమేష్,నవీన్‌రెడ్డి,ఆర్.ప్రకాష్, నందిపాటి మనోహర్,ఐషీరుద్దిన్, పిన్నింటి రమ్య,మోరంపూడి పాండు, జిల్లా నాయకులు బత్తిని ఉపేందర్, కుటుంబరావు, వై.శ్రీనివాసరావు, వాసిరెడ్డి, వీరభద్రం, అఫ్జల్, సదానందం, పగడాల నాగేశ్వరరావు, బాలాజీ,వర్మ తదితరులు పాల్గొన్నారు.

### పుల్లారావు మృతికి సిపియం జిల్లా కమిటి,సున్నా సంతాపం

మోరంపూడి పుల్లారావు ఆకాల మరణం పార్టీకి, ప్రజాసంఘాలకు ముఖ్యంగా సత్తుపల్లి,అశ్వారావుపేట నియోజకవర్గాల ఉద్యమాలకు తీరనిలోటని సిపియం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు.పార్థీవ దేహాన్ని మమత మెడికల్ కాలేజికి కుటుంబ సభ్యులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లారావు మృతికి సిపియ ం జిల్లా కమిటి సంతాపం,కుటుంబానికి సానుభూతిని తెలియజేసినట్లు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పార్టీ,ప్రజా ఉద్యమాల్లో నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు, హఠాత్తుగా మరణించడం చాలా బాధకరమన్నారు.వారికి సిపియం ఖమ్మంజిల్లా కమిటి నుండి సంతాపం,సానుభూతిని తెలియజేశారు.






## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### కమిషనర్ సతీమణి నిశితశర్మ

క్రైం, మార్చి7, ప్రభాతవార్త: సమాజంలోని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సతీమణి, స్కూల్ చైర్‌పర్సన్ నిశిత శర్మ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కృష్ణప్రసాద్ మోమోరియల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు కూడా పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి

### జెడ్పిటిసి ప్రియాంక

రఘునాథపాలెం, మార్చి7, ప్రభాతవార్త:- మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు చైతన్యవంతులు కావాలని రఘునాథపాలెం జెడ్పిటిసి మాలోత్ ప్రియాంక సూచించారు. అంత ర్జాతీయ మహిళా




దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రజా సంక్షేమం కోసం పురుషులతో సమానంగా పోటి పడాలని పిలుపునిచ్చారు.ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో మహిళలు తమ వంతు కర్తవ్యాన్ని పాటిస్తూ నిరంతరం సమాజం కోసం కృషి చేయాలన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కార్పొరేషన్, మార్చి7, ప్రభాతవార్త:



నగరంలోని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో గల ఎస్ఆర్ కన్వెన్షన్‌సెంటర్‌లో జిల్లా యువజన కాంగ్రెస్ సూపర్‌శక్తి షీ కమిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సీనియర్ అడ్వకేట్ వనం కృష్ణవేణి, ప్రముఖ ఎండోక్రైనాలజీ, మహిళా ఫిజిషియన్ డాక్టర్ కావ్యచంద్ యోగా ట్రైనర్ కవిత హాజరు అయ్యారు.ఈ కార్యక్రమాని ్ని సూపర్‌శక్తి షీ జిల్లా కో-ఆర్డినేటర్ హారిక నాయుడు అధ్యక్షత స్వర్గీయ వీరవనితలు మధర్‌థెరిస్సా,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ సూపర్‌శక్తి షీ కమిటి ఏర్పాటు తద్వారా టీనేజ్ అమ్మాయిలకు సూపర్‌శక్తి షీ కమిటి ఏవిధంగా సహాయపడుతుందని వివరించారు. కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా కార్పొరేటర్ రావూరి కరుణా సైదిరెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### పివోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి

కార్పొరేషన్, మార్చి7, ప్రభాతవార్త:- మనువాదాన్ని,మతోన్మాదాన్ని మరింతగా బలోపేతం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం 50సంవత్సరాల సందర్భంగా మార్చి 8 నుండి 31వరకు సభలు సమావేశాలు నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలోని రామనరసయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత అధ్యక్షతన జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలలో ఉన్న విశ్వాసాలను,వెనుకబాటు తనాన్ని ఆసరా చేసుకుని మోడి ప్రభుత్వం మత విద్వేశాలను రెచ్చగొడుతుందని అయోధ్య రామ మందిరం అంటూ రాముడిని రాజకీయ రొంపిలోకి దింపి లబ్దిపొందాలని చూస్తున్నాడని ఆమె విమర్శించారు.భేటి బచావో,భేటిపడావో నినాదాలు చేస్తూ నిర్మల భారత్ వికసించు భారత్ అచ్చేదిన్ లాంటి నినాదాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని విద్య ఉపాధి వేతనాలలో ఇలా అడుగడుగునా అన్నింట్లో స్త్రీలు వివక్షతను ఎదుర్కొంటునా ్నరని మహిళా సంక్షేమ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా దేశంలో,రాష్ట్రంలో మహిళలు దాడులకు,హత్యలకు బలవుతున్నారని ఆమె అన్నారు.దేశంలో మహిళలు 70శాతం మంది ఏదో ఒక హింసకు గురవుతున్నారని సర్వేలు చెబుతున్నాయని ఆమె అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చైతన్యపర్చాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి,నాయకులు రూన్సీ,శోభా పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




### నేటి బాలికలు ఆదర్శ మహిళల దారిలో నడవాలి

### - పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి

విద్యావిభాగం, మార్చి7, ప్రభాతవార్త: ఖమ్మంనగరంలో గల స్థానిక శ్రీనగర్ కాలనీలోని, రెజొనెన్స్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి గారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సంప్రదాయకంగా,రాజకీయంగా ఎన్నో అవరోధాలను అధిగమించి వారి అద్భుతమైన నైపుణ్యాలను వారు పొందిన విజయాలకు సూచికగా ప్రతి మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపుకుంటున్నారని, మహిళా సాధికారతే దేశాభివృద్ధి అని మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు తిరుగుతారని నేటి బాలికలు కూడా ఆదర్శ మహిళల దారిలో నడిచి పోటి ప్రపంచంలో నిలవాలని ఇలా ఎంతో స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేసి అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలే, మధర్‌థెరిస్సా,మలాల యూసఫ్‌జై, కల్పనా చావ్లా సరోజిని నాయుడు వంటి ఎందరో మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. రెజొనెన్స్ శ్రీనగర్‌లో బాలికలకు ఆత్మవిశ్వాసం,పోటితత్వంతో పాటు అన్నిరంగాలలో తీర్చిదిద్దడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని తెలియజేస్తూ అందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల యం.ప్రసన్నరావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.






# అలుపెరుగక పోరాటం చేస్తున్న మహిళలు

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 :* అసమానత్వం, వేధింపుల వంటి సమస్యల వలయంలో నేటి మహిళలు అలుపెరుగక పోరాటం చేస్తూ అన్నిరంగాల్లో ముందుకు వెళుతున్నారని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. గురువారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు డాక్టర్లుగా, లాయర్లుగా, అటవీశాఖలో, పోలీస్‌శాఖలో, సైనికులుగా సమర్ధవంతంగా



పనిచేస్తూనే అంతరిక్ష పరిశోదనల్లో, శాస్త్ర, సాంకేతిక, రాజకీయ రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారన్నారు. అంతటితోనే సంతృప్తి చెందకుండా స్వశక్తితో మరింత పురోగమించాలని, అందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం మణుగూరు ఏరియాలో వివిధ డిపార్టుమెంట్లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏరియా అధికారులు నర్సిరెడ్డి, సలగల రమేష్, డి.శ్రీనివాస్, పీ.బీ.అవినాష్, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఎండీ.మదార్‌సాహెబ్, అనురాధ, బోడ సరిత, జి.ప్రియాంక, కార్మిక సంఘం నాయకులు వై.రాంగోపాల్, సేవా సెక్రెటరీ షాకీర, లేడీస్‌క్లబ్ సెక్రెటరీ కవిత, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, ఎండీ.యూసఫ్, లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 :*




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మహిళా దినోత్సవ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.నాగశ్రీ, పి.బానుమతి, ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు ఎస్కే.షానాజ్, అమ్మనాన్న వృద్ధాశ్రమ నిర్వాహకురాలు భూక్యా కాంతమ్మలను మెమోంటోలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరా హుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, రాంబాబు, తారా ప్రసాద్, బుజ్జమ్మ, నాగదేవి, సీతారత్నం, ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, శ్రీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీయూపీఎస్ కూనవరంలో మహిళాదినోత్సవ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 :*



మణుగూరు మండల పరిధిలోని కూనవరం పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్.జయలక్ష్మిని విద్యార్థుల చేతుల మీదుగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు మహిళా దినోత్సవ ప్రాముఖ్య తను వివరించారు. ప్రధానోపాధ్యాయులు కె.సారయ్య, ఉపాధ్యాయులు రఘుమోహన్‌రావు, బి.ఈరు, బి.పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో మహశివరాత్రి పురస్కరించుకొని గురువారం తహసీల్దార్ కే నాగాప్రసాద్ చలివేంద్రం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వివిద పనులతో మండలంలోని ప్రజలు ఎండలో పడి కరకగూడెం వస్తారు వారి దహార్తి తీర్చేందకు చలివేంద్రం బాగాఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని ఆదివాసీలకే కేటాయించాలి!

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఆదివాసీ అఖిల పక్ష్య సంఘాల (జేఏసి) పినపాక నియోజక వర్గం కన్వీనర్ వజ్జ నర్సింహారావుదొర ఆద్వర్యంలో గురువారం కరకగూడెం మండలంలో పర్యటించి ఆదివాసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..రాజకీయ పార్టీలు ఆదివాసీలను చులకన భావనతో ఓటు బ్యాంకు రాజకీయలను చేస్తున్నాయని 1950 నుండి రాజ్యంగ బద్ధంగా భారతదేశంలో వివిద రాష్ట్రలలో వారియొక్క ఆచార సంస్కృతి,సాంప్రదాయాలను పాటిస్తూ జీవన శైలిని కొనసాగిస్తున్నారు.రాజ్యంగంలోని ఆర్టికల్ 332 ద్వారా అసెంబ్లీ ఎస్టీలకు సభ్యత్వ హక్కు ప్రపంచ మేధావి డా.బిఆర్ అంబేద్కర్ కల్పించారని ఆదివాసీలకు లభించాల్సిన హక్కులను రాజకీయపార్టీలు అసలైన ఆదిమజాతులకు దక్కకుండా కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు,వలస వచ్చిన లంబాడాలకే సీట్లు కేటాయిస్తే మేము చూస్తూ ఉరుకోబోమని మా సత్తా ఏమిటో చూపిస్తామని అన్ని రాజకీయపార్టీలకు అల్టిమెట్ జారీచేశారు.మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులైన చందా లింగయ్యదొరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొగ్గల రవి,ఆర్కేదొర,కృష్ణ,సతీష్ తధితరులు పాల్గొన్నారు.

## 10న గురుకులంలో ఫైనల్ స్క్రీనింగ్ టెస్ట్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గురుకులం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కళాశాలలో (సీవోఈ) ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు ఫైనల్ స్క్రీనింగ్ టెస్ట్ ఈ నెల 10న భ్రదాచలం గిరిజన గురుకుల కళాశాలలో జరుగుతుందని భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపల్ ఎం.దేవదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ 1లో అర్హత సాదించిన వారు తమ హాల్‌టిక్కెట్, అడ్రస్ ప్రూఫ్‌లలో ఏదైనా ఒకటి తీసుకుని పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని, ఈ పరీక్షకు ముందుగానే గంట ముందు హాజరుకావాలని తెలిపారు. హాల్ టిక్కెట్ ఇప్పటివరకు డౌన్‌లోన్ చేసుకోని విద్యార్థులు వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త ::*



ఆదివాసీ, గిరిజన గ్రామాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు, గిరిజనులకు, గిరిజన కుటుంబాలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆ పరమశివుని కరుణాకటాక్షాలతో ఉద్యోగులు, ఆదివాసీ గిరిజన కుటుంబాలు, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## మహిళలంతా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు రావాలి

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు గురువారం ఈవో సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ మహిళా పినపాక నియోజకవర్గం బీ.బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, స్థానిక మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్నలు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ చేశారు. పలువురు మహిళలకు ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ .. మహిళలంతా ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు రావాలని, గతంలో మహిళల్లో చదువుకు ఆదరణకు దూరంగా ఉండే వారని, కాలం మారుతున్న కొద్ది పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందుంటున్నారని, సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్ళకు ధీటుగా అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల నాయకురాలు సుగుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పలు పార్టీలకు చెందిన మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దుమ్ము గూడెం మండలంలోని పలు దేవాల యాల్లో ముస్తాబవు తున్నాయి. మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం, చిన్నఅరుణాచలం, ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శివాలయం, సీతారాంపురం గ్రామంలో ఉన్న శివాలయం, లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న దాసాంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి దేవాలయం, చిన్నబండిరేవు గ్రామంలో ఉన్న శివాలయం, అలాగే దుమ్ముగూడెం గ్రామంలో గోదావరి నది ఒడ్డు ఉన్న నందులరేవు శివాలయం శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబవుతున్నాయి. శివరాత్రి సందర్భంగా పలు దేవాలయాల్లో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నారు.

# కన్నులపండువగా ఇలవేల్పుల జనజాతర

## వనం రాకతో ప్రారంభమైన నిండుజాతర

## భక్తిశ్రద్ధలతో పగిడిద్దరాజు-సమ్మక్కల నాగవేల్లి

## ఇలవేల్పులను దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం

**గుండాల, ప్రభాతవార్త:**
సమ్మక్క-సారక్క మేడారం జాతర ముగిసిన అనంతరం గుండాల మండలం యాపలగడ్డలో నిర్వహించే పగిడిద్దరాజు-సమ్మక్కల నాగవేల్లి జాతర కన్నులపండువగా సాగుతుంది. గురువారం ఇలవేల్పులు గద్దెలపై కొలువు తీరడంతో మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు దర్శనం కోసం యాపలగడ్డకు బారులు తీరారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పులను దర్శించుకుని బెల్లం, కొబ్బరికాయలతో తమ మొక్కులను చెల్లించుకుని చల్లంగా చూడాలని వేడుకున్నారు. బుధవారం పగిడిద్దరాజు గద్దెలపైకి రావడం గురువారం సమ్మక్కతల్లి గద్దెపైకి చేరుకోవడంతో జాతర పరిపూర్ణత సంతరించుకుంది. వడ్డెలు, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి పగిడిద్దరాజు-సమ్మక్కలను గద్దెలపైకి స్వాగతించారు. వడ్డెలు, పూజారులు, తలపతులు గద్దెల చూట్టూ ప్రదిక్షణలు చేసి ఇలవేల్పులను గద్దెలపై ప్రతిష్టించడం జరిగింది. ఈ క్రమంలో ఇలవేల్పులను దర్శించుకునేందుకు వచ్చిన భక్తజనం గద్దెలపై కొలువదీరిన పగిడిద్దరాజు-సమ్మక్కలను దర్శించుకుని పులకించిపోయారు. ఆదివాసీ గిరిజనులు ఆరాధ్యదైవమైన వనదేవతలను, ఇలవేల్పుల జాతర ప్రతియేటా ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుందని ఇక్కడ దేవతలను దర్శించుకుంటే ఎటువంటి కష్టాలైనా కడతేరుతాయని భక్తులు పేర్కొంటున్నారు. భక్తి శ్రద్దలతో పూజలను నిర్వహించి చల్లంగా చూడాలంటూ వేడుకున్నారు. ఈ వేడుకల్లో మేడారం ట్రస్టు ఛైర్మన్ ఆరెం లచ్చు పటేల్ పగిడిద్దరాజు-సమ్మక్కలను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు ఆరెం అప్పయ్య, లక్ష్మినర్సు, కాంతారావు, పెద్ద కాంతారావు, నాగేశ్వర్‌రావు, బిక్షం, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.








# శివరాత్రి వేడుకలకు సిద్ధమైన శైవక్షేత్రాలు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంతో పాటు మండలంలోని మహా శివరాత్రి వేడుకలకు శైవక్షేత్రాలను సుందరంగా తీర్చిదిద్దారు. మహా శివుడి అనుగ్రహం కోసం వచ్చే భక్తజనులకు ఆలయాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచే భక్తులు ఆలయాల్లో జరిగే అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు పోటెత్తనుండటంతో ఆలయాలలో ప్రత్యేక అలంకరణలు, విద్యుద్దీపాలతో కాంతులీనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇల్లెందు పట్టణంలోని మార్కెట్ శివాలయం, కళాసీబస్తీలోని పాత శివాలయం, హరిహర క్షేత్రం ఆలయాలకు భక్తులు పోటేత్తనున్నారు. మహా శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణ వేడుకలను తిలకించి భక్తులు పరవశించిపోన్నారు. అంతే కాకుండా మహా శివరాత్రి సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో స్థానిక జేకే సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో జాగారం వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భక్తులకు వినోద కార్యక్రమాల్లో బాగంగా జబర్దస్త్, ఢీషో కళాకారులు అలరించనున్నారు.

# మహిళలు నిరంతర శ్రామికులు

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**ఇల్లెందు, ప్రభాతవార్త:**
మహిళలు విశ్రాంతి లేకుండా నిరంతర శ్రామికులుగా పనిచేస్తున్నారని ఇల్లెందు ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు నిమ్మిఆనంద్ అన్నారు. గురువారం ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి పాఠశాల నుంచి సీఈఆర్ క్లబ్ వరకు మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని అన్నారు. కుటుంబాన్ని, తన వృత్తిని రెండింటికి న్యాయం చేస్తూ విశ్రాంతి లేకుండా శ్రమిస్తుందని ఐనప్పటికీ లింగ వివక్ష కొనసాగుతూనే ఉందని అన్నారు. నేటికీ సమాజంలో మహిళలపై దాడులు జరుగుతుండటం బాధాకరమన్నారు. మహిళలు తమకున్న హక్కులను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ మహిళలకు సమాజంలో సముచిత గౌరవాన్ని కల్పించాలని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు నేటి ఆధునిక యుగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళలను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. అంతే కాకుండా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణలకు సంబందించిన ధృవీకరణ పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీయం(పర్సనల్) జీవి మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కవిత, డాక్టర్ కల్పన, సేవా సెక్రటరీ కె.విజయ, ఉష శ్రీ, ప్రహలాద్ తదితరులు పాల్గొన్నారు.



**-పలువురి మహిళల అసంతృప్తి**

మహిళా దినోత్సవం సందర్భంగా సేవా సమితి ద్వారా ఉచిత శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాల జారీ విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటూ పలువురు మహిళలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ధృవీకరణ పత్రాలలో తమ ఫోటోలు, సంతకాలు లేకుండానే వేదికపై కాకుండా వేదిక కింద జారీ చేశారని అన్నారు. తాము శిక్షణ సమయంలో ఫోటోలు అందించామని కానీ యాజమాన్యం నిర్లక్ష్యంతో ఫోటోలు లేకుండానే ధృవీకరణ పత్రాలను అందించారన్నారు. అంతే కాకుండా ఫోటోలు, ధృవీకరణ పత్రాలను తీసుకుని జీఎం కార్యాలయానికి వస్తే ఫోటోలు అతికించి సంతకాలు చేసిస్తామని పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఫోటోలు లేని విషయం ముందుగాతెలియజేస్తే అందజేసేవారమని అందరితో పాటు మహిళా దినోత్సవం సందర్భంగా తాము వేదికపై ధృవీకరణ పత్రాలను తీసుకునేవాళ్లమని ఆవేదన వ్యక్తం చేశారు.

# పది విద్యార్థులకు అల్పాహారం వితరణ



**ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని కొమరారం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారంగా పండ్లను శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ సురేశ్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు జరుగుతున్నందున విద్యార్థులకు అల్పాహారంగా పండ్లను వితరణగా అందించడం హర్షణీయమన్నారు. విద్యార్థదలు పాఠశాల సమయ వేళల అనంతరం ఇంటి వెళ్లకుండా పాఠశాలలో నిర్వహించే అదనపు తరగతుల వల్ల అల్పాహారం లేక నీరసించిపోతన్నారని ఇటువంటి తరుణంలో పండ్లను వితరణగా అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

# మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
మహిళలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమవ్వాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు యదళ్లపల్లి సావిత్రి, జిల్లా నాయకురాలు రేసు సరిత పిలుపునిచ్చారు. మార్చి 12వవ తేదీన కొత్తగూడెంలో నిర్వహించనున్న మహిళా సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఎల్లన్న నగర్‌లో గురువారం పీవోడబ్ల్యూ ఇల్లెందు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మోదీ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను తిప్పకొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజల్లోని విశ్వాసాలను, వెనుకబాటు తన్నాన్ని ఆసరాగా చేసుకుని మత విశ్వాసాలను రెచ్చగొడుతున్నారని, ఆయోధ్య రామమందిరం పేరుతో రాముడిని రాజకీయ రొంపులోకి దింపి లబ్దిపొందేందుకు చూస్తున్నారని ఆరోపించారు. దేశంలో మనువాద భావాజాలాన్ని పెంచిపోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోజా, బుజ్జి, సుగుణ, రామి, బుర్ర రాఘవులు, ఇస్లావత్ కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# రక్షణతోకూడిన ఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**ఇల్లెందు, ప్రభాతవార్త:**
రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగా కార్మికులు, ఉద్యోగులు ముందుకు సాగాలని జేకే ఉపరితలగని ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం జేకే ఉపరితలగనిలో భద్రతపై కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పని ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాద రహిత సింగరేణి లక్ష్యంగా అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారు. అందరూ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపి, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని తెలిపారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని, వేసవి దృష్ట్యా ఉద్యోగులందరూ స్వీయ రక్షణ చర్యలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణ చందర్, సేఫ్టీఆఫీసర్ శివప్రసాద్,సీనియర్ పర్సనల్‌అధికారి సుధాకర్ పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
మహిళా దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని 13వ వార్డులో మహిళలను, గర్భిణీలను ఘనంగా సన్మానించారు. వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ ఈ వేడుకల్లో పాల్గొని గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా మహిళలు సమాజంలో రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, హత్యాచారాలను నిర్మూలించేందకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయకుమారి, నాగమణి, మల్లికాంబ, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, సుజాత, ఉమాదేవి, తారాబాయి ఆయాలు షాహిన్ పాల్గొన్నారు.



# మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభం

## పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లోని లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా నేరుగా లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి అందజేశారు. మండలంలోని కోయరంగాపురం, మల్లాయిగూడెం, ఉసిర్లగూడెం, తిరుమలకుంట, నందిపాడు, వినాయకపురం తదితర గ్రామాల్లో పర్యటించిన జారె దాదాపు 35 చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జేష్ట సత్యనారాయణ చౌదరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నందిపాడు పాఠశాల తనిఖీ:**

మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం తాను ఉపాధ్యాయునిగా పనిచేసిన నందిపాడు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకార్యలు, వసతులు పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి విద్యా పురోగతిని తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.





# జెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోటర్లు పంపిణీ

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపురం పంచాయతీలోని నెమలిపేట గ్రామంలో జలగం వెంగలరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ మంత్రి జలగం ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో గిరిజన రైతులకు ఎలక్ట్రికల్ మోటర్‌లు, పంపుసెట్లు, స్టార్టర్‌లు ఏర్పాటు చేశారు. వీటిని గురువారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పేద గిరిజనుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని జలగం ప్రసాద్ జెవిఆర్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున జలగం ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, సత్యనరాయణ చౌదరి, అటవీ, ఫారెస్ట్, ఎలక్ట్రికల్ వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు కనకాద్రి గుట్టలపై శివపార్వతుల కల్యాణం

**చంద్రుగొండ, మార్చి 7 – ప్రభాతవార్త:** మండలంలోని బెండాలపాడు సమీపంలోని కనకాద్రి గుట్టలపై కాకతీయుల కాలం నాడు నిర్మించిన శివాలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం జరిపించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం అర్ధరాత్రి నుంచి స్వామివారికి అభిషేకాలు, పూజలు జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కనకాద్రి గుట్టలపై జరిగే స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. జూలూరుపాడు, జూలూరు పాడు, కల్లూరు, మండలాలకు చెందిన భక్తులు హాజరుకానున్నారు.





**ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై మాచినేని రవి**

మండలంలోని బెండాలపాడు గ్రామ సమీపంలోని కనకాద్రి గుట్టలపై జరిగే శివరాత్రి వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఏర్పాట్లను చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి పరిశీలించారు. గురువారం ఎస్సై తన సిబ్బందితో కలిసి కనకాద్రి గుట్టలపై జరుగుతున్న పనులను పరిశీలించి ఆలయ నిర్వాహకులకు సూచనలు చేశారు.

# స్త్రీశక్తి భవన్‌లో మహిళ దినోత్సవ వేడుక

**అశ్వారావుపేట టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలో గల స్త్రీ శక్తి భవన్‌లో గురువారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు ఎపిఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, కబడ్డీ, కుర్చీల ఆటల పోటీలు నిర్వహించి అనంతరం మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిసిలు అపర్ణ, సుమిత్ర, విఓఎలు శివకుమారి, కృష్ణ కుమారి, వెంకటరమణ, బుజ్జి, మంగ, బేబి పాల్గొన్నారు.








# గృహ బానిసగానే కొనసాగుతున్న మహిళ

**దమ్మపేట, మార్చి 7 ప్రభాతవార్త:** మహిళలను విముక్తి చేసే అన్ని చట్టాలను చేసినప్పటికి ఆమె ఇంకా గృహ బానిసగానే కొన సాగుతుందని, ఈ పద్దతి మారాలని యుటిఎఫ్ మండల నాయకురాలు కనకదుర్గ పేర్కొన్నారు. గురువారం యుటిఎఫ్, సిఐటియుల ఆధ్వర్యంలో మండలంలోని గండుగులపల్లి గ్రామంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని భూలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాన్ని మార్చేందుకు మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, దారా మల్లిఖార్జునరావు, రమేష్ కుమార్, అంజలి, శ్రీనివాసరావు, ప్రసాద్, శారద తదితరులు పాల్గొన్నారు.

# అంకంపాలెంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, మార్చి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా ఉపాధ్యాయులు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ స్త్రీ లేక పోతే జననం లేదు స్త్రీ లేక పోతే గమనం లేదు స్త్రీ లేక పోతే సృష్టే లేదని మహిళా సాధికార సాధన విద్య ద్వారానే సాధ్యమని అన్నారు. అనంతరం మహిళ టీచర్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ, శ్యామల, వెంకట రమణ, రామకృష్ణ, వీరభద్రం, శ్రీను, కృష్ణప్రసాద్, అనూష, నాగేంద్ర, రమాదేవి, రజని, సత్యవతి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ దినోత్సవం




**దమ్మపేట ఏజెన్సీ, మార్చి 7:** జాతీయ మహిళ దినోత్సవన్నిపురస్కరించుకోని దమ్మపేట గీతంజాలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మహిళ ఉపాద్యాయులను వాసవి క్లబ్‌దమ్మపేట వారి అద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ప్రీన్సిపల్ మేడిది వెంకట రత్నం ద్యక్షతన జరిగింది. ముఖ్యతిగా వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు పాల్గోన్నారు. ఆయన మాట్లాడుతూ స్త్రీలేనిదే మానవ జాతికి మనుగడ లేదని, మన భారత దేశంలో స్త్రీ ని గౌరవించురోవటం సంప్రదాయమన్నారు. మహిళ దినోత్సవం రోజున వారి త్యాగలను స్మరించుకుంటు వారిని సన్మనించుకోవటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీమనేని శ్రీనివాసరావు, మహిళ ఉపాద్యాయులు, సిబ్బంది పాల్గోన్నారు.

# మహాశివరాత్రి జాతరకు ముస్తాబౌతున్న శివక్షేత్రాలు

**కోటిలింగాల మహా జాతర ప్రారంభం**

**కారేపల్లి,మార్చి 7, ప్రభాతవార్త:**
సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల కోటిలింగాల దేవాలయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సబ్ డివిజన్‌లో అతిపెద్ద 2వ జాతరగా ప్రసిద్ధికెక్కింది. కోటి లింగాల ఉత్సవాలు మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రారంభం కానున్నది. స్వయంభుడిగా పూజలందుకుంటున్న శివాలయం మహాశివరాత్రికి ముస్తాబౌవుతుంది. అయితే ప్రతి సంవత్సరం ఈ ఆలయానికి విచ్చేసిన భక్తులు తలస్నానాలు చేసుకునేందుకు నేడు బుగ్గవాగు ఉపయోగం లేకుండా పోయింది. వాగులో కలువ తామర నాడు మొక్కలు అల్లుకుని స్నానాలు చేయడానికి వీలులేకుండా అయింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్నానాలకు ఏర్పాట్లు చేయడంలో కమిటీ సభ్యులు చేస్తున్న యత్నాలు ఫలించేటట్లు లేదు. ఇకపోతే జాతర రోజున అనేక మంది భక్తులు తమ పెద్దలకు తర్పణాలు వదులుతారు. శుక్రవారం నుండి జరిగే మహా శివరాత్రి జాతరకు మండలంలోని కోటిలింగాల, గేట్ కారేపల్లి, బుగ్గవాగు సమీపంలో గల శ్రీరామలింగేశ్వర ఆలయాలు ముస్తాబౌతున్నాయి. ప్రతి ఏడాది కోటిలింగాలలో జరుగు జాతరకు చుట్టూ పక్కల మండలాల నుంచి వేలాది మంది భక్తులు శివనామస్మరణతో ఈ ప్రాంతమంతా మారుమోగుతుంది. కోటి లింగాల ఏరువద్ద కాకతీయుల కాలం నుండి శివుడు స్వయంభువుడిగా పేరొంది.... ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం, 3088లింగాలు, నాగేంద్రుడు వంఇ ఆకృతులతో ప్రతిష్టించి ఆలయ విశిష్టతను ఇనుమడింప చేశారు. ఆలయ కమిటీ ప్రారంభమైన ఈ జాతర నిర్వీరామంగా 3రోజుల పాటు కొనసాగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా పోలంపల్లికి చెందిన గిరిజనులే జాతరకు సంబందించి ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ జాతరను తిలకించడానికి కారేపల్లి, కామేపల్లి, ఇల్లందు, టేకులపల్లి, బయ్యారం, గార్ల మండలాలు నుండి వేలాది మంది భక్తులు తరలివస్తారు. కోటిలింగాలుగా ప్రసిద్ది చెందిన వైపక్షేశంలో భక్తులు సమీపంలోని బుగ్గవాగు తలస్నానాలు ఆచరించి శివలింగాన్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం విపరీతంగా ఎండలు పెరుగుతుండడంతో జాతరకు వచ్చే ప్రజలకు కమిటీ చేసి ఏర్పాట్లు ఇబ్బందికరంగా మారాయి. శివరాత్రి రోజున 100మంది భక్తులు ఎండలోనే నిల్చోని శివలింగాన్ని దర్శించాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఆలయ పరిసరాలలో సరైన ఖాళీ ప్రదేశం లేకపోవడంతో పాటు రహదారి సౌకర్యం అంతంతమాత్రంగానే ఉంది. భక్తులకు త్రాగు నీటి సమస్య ప్రతి సంవత్సరం ఇబ్బందిగా మారింది. ఇటీవలే మహబూబాబాద్ రోడ్డు సమీపంలో కిలో మీటర్ పరిధిలో ఉన్న కోటిలింగాలకు బీటీ ఏర్పాటు చేయడంతో భక్తుల కష్టాలు నెరవేరాయి. అదే విధంగా కారేపల్లి, కామేపల్లి మండలాల నుంచి వచ్చే ప్రజలు రోడ్డు మార్గం నుంచి కీలో మీటర్లకు పైగా కాలినడకన వచ్చి గుడికి చేరుకోవాల్సి ఉంటుంది. ఈ మార్గంలో కోటి లింగాల ఆనకట్టపై నుండి నడవాలంటే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పెద్ద జాతర నిర్వహిస్తున్న పర్యవేక్షణ లోపం ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేవాదాయ శాఖ స్వాధీనంలోకి ఈ జాతరను తీసుకొని ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు చూడాలని మండల వాసులు కోరుతున్నారు. అదే విధంగా మహాశివరాత్రి రోజున గేటు కారేపల్లి సమీపంలో శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నుండి 3రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు ఇక్కడకు చేరుకునే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా దేవాదాయ శాఖ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.








# కోటిలింగాల మహాజాతరకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తు

**సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి**



**కారేపల్లి, మార్చి 7, ప్రభాతవార్త :**
పోలంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో మహా శివరాత్రిని పురస్కరించుకుని జరగనున్న కోటి లింగాల మహా జాతరలో భక్తులకు ఏలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా విస్తృత పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ తిరుపతిరెడ్డి గురువారం తెలిపారు. కోటిలింగాల దేవాలయం వద్ద జాతరలో ఏర్పాటు చేస్తున్న బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ విలేఖరులతో మాట్లాడుతూ.... జాతరలో ప్రజలు ఇబ్బందులు పడకుండా విస్తృతమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాపిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. వాహనాల నిలుపు స్థలాన్ని పరిశీలించారు. గుడి ప్రాంగణంలో సామాన్య భక్తులు కూడా దర్శించుకునేలా భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలకుడా కోటి లింగేశ్వర స్వామిని స్వయంగా చూసి దర్శించుకునే విధంగా బారీకేట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు ఎస్ఐతో కలిసి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 50మంది పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు.

# నేటి సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

**వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు**

**కారేపల్లి,మార్చి 7, ప్రభాతవార్త :**
నేటి సమాజాభివృద్ధిలో మహిళలపై కీలక పాత్ర అని మండల విద్యాశాఖాధికారి జయరాజ్ గురువారం పేర్కొన్నారు. ప్రపంచ మహిళల దినోత్సవం సందర్భంగా సింగరేణి మండలం పేరుపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో పంచాయితీ ప్రత్యేక అధికారి మండల విద్యాశాఖాధికారి జయరాజ్ మాట్లాడుతూ.... నేడు మహిళలు వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనపరుస్తూ తమ ప్రతిభ పాఠవాలను ప్రదర్శిస్తూ పురుషులకు ధీటుగా సమాజ సేవలో భాగస్వాములౌతున్నారన్నారు. ప్రభుత్వాలు మహిళా ఉన్నతి పట్ల తీసుకుంటున్న చర్యలే నేడు రాజకీయపరంగా ఉపాది అవకాశాల్లో పోటీ పడుతున్నారన్నారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన నిర్వహిస్తూ దేశ గౌరవ ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నారని కొనియాడారు. ఒక కార్మిక ఉద్యమం నుంచి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే పుట్టుకొచ్చిందని తెలుపుతూ గతంలో ఎంతో మంది మహిళలు తమ హక్కుల కోసం చేసిన పోరాటాల ఫలితమే. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నిరంజన్, సీఆర్పీ రాము తదితరులు పాల్గొన్నారు.



# 10న జరిగే రీజియన్ మీట్‌ను జయప్రదం చేయండి

**రీజియన్ చైర్మన్ లగడనాటి ప్రభాకర్**

**తల్లాడ(వైరా),మార్చి07,ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలో రీజియన్3లో ఉన్న జోన్1 జోన్2 జోన్3 ఖమ్మం క్లబ్ ఖమ్మం గ్రేట్ ఖమ్మం స్తంభాద్రి ఖమ్మం స్టార్స్ వైరా లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ మధిర గోల్డ్ క్లబ్ కల్లూరు లయన్స్‌క్లబ్ తల్లాడ, ఏవిఎం బంజర క్లబ్‌లు అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు, జోన్ చైర్మన్‌లు జిల్లా కమిటీ సభ్యులు పదో తారీఖు ఆదివారం శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం దగ్గర ఉన్న నిమిషాంబిక కళ్యాణ మండపంలో జరిగే రీజియన్ మీట్స్‌ను జయప్రదం చేయాలని రీజియన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్‌రావు గురువారం సమావేశంలో తెలిపారు. పదో తారీఖు జరిగే రీజియన్ మీట్‌లో బ్యానర్ ప్రదర్శన ఫొటో ఎగ్జిబ్యూషన్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8 నెలల కాలంలో క్లబ్‌లు చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డులు కూడా ఉంటాయని ఆదివారం ఉదయం 9గంటల నుండి క్లబ్‌ల కార్యక్రమాలు మొదలవుతాయని కావున భ్యులతో పాటుగా కుటుంబ సభ్యులు కూడా సకాలంలో సమయపాలన పాటించి పాల్గొని రీజియన్ మీట్ జయప్రదం చేయాలని ప్రభాకర్‌రావు తెలిపారు. రీజియన్ మీట్ ప్రోగ్రాం చైర్‌పర్సన్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ రీజియన్ మీట్‌కు ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న స్పెషల్ ఇన్వైట్‌గా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టు నంబూరి మధుసూదన్‌రావు వెంపటి లక్ష్మీనారాయణ, దారా కృష్ణారావు, ఏ.రాఘవరెడ్డి, గెస్ట్ ఆఫ్ ఆనర్స్‌గా జిఎల్‌టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక, జీఎస్టీ కోఆర్డినేటర్ దశరథి జిల్లా జిఈటి కోఆర్డినేటర్ శివశంకర్, సింహాద్రి, ఎఫ్‌డబ్ల్యూసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, జోన్ చైర్మన్‌లు డిపిసి.రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, చలువాది నగేష్ తదితరులు పాల్గొంటారని, కావున రీజియన్ మీట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, తదితరులు పాల్గొన్నారు.





# గృహ జ్యోతిలో గిరిజన కుటుంబాల్లో ఆనందోత్సావాలు

**కారేపలి, మార్చి 7, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ హామీ పథకాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహజ్యోతి కార్యక్రమం అమలు జరుగుతుండడంతో గిరిజన కుటుంబాల్లో ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయి. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పంచాయితీలలో గురువారం పులువురు మహిళలు జీరో కరెంటు బిల్లులను చూపిస్తూ హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలు, గృహజ్యోతి పథకం కింద 200ల యూనిట్ల లోపు కరెంట్ బిల్లులు సబ్సిడీ కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసునాయక్, రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ భద్రు నాయక్, విద్యా కమిటీ చైర్మన్ భీముడు, పార్టీ నాయకులు జరపల కిషన్, జి కళ్యాణ్, లక్ష్మణ్, ధోని, రాందాస్, బావ్‌సింగ్, నవీన్, కున్న, వినాయక్, మహేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# షేర్పు మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా పోటీలు

**కొణిజర్ల,మార్చి07,ప్రభాతవార్త:**
మండల పరిధిలో గల సింగరాయపాలెం గ్రామంలో గురువారం షేర్పు మండల సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను గ్రామంలోని ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహింది పోటీల నిర్వహణలో పాటల పోటీల సందర్భంగా గ్రామానికి చెందిన ఆశావర్కర్స్ ఎం.జ్యోతి మహిళలకు సంబంధించిన పాట పాడగా ప్రథమ బహుమతిని ఐకెపి ఆధ్వర్యంలో అందుకున్నారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో వెలుగు శాఖకు చెందినటువంటి మహిళలు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల ఐకెపి సిసిబి శ్రీనివాసరావు హాజరై కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీలు వెంకటలక్ష్మి, పలువురు అంగన్‌వాడీలు, ఐకెపి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సింగరేణి దుమ్ము,దూలికి హడలెత్తుతున్న కిష్టారం ప్రజలు

### జ్వరాల భారిన పడిన అంబేద్కర్ కాలనీ వాసులు
### ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్‌లో చేరిన జ్వర పీడితులు
### మెడికల్ క్యాంపులు పెట్టండి .. మా ప్రాణాలు కాపాడండి
### సింగరేణి బాధితుల గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:**
మా ప్రాంతంలో నల్ల బంగారం ఉత్పత్తి చేస్తున్నారంటే నాడు సంతోషించి మా భూములు సైతం తక్కువ రేట్లకే ఇచ్చాం. తరవాత బొగ్గు రవాణాకు రైల్వే లైన్ వస్తుందంటే మరింత సంతోషించాం. పై రెండూ వచ్చిన తరువాత ఇప్పుడు వీటి ద్వారా దుమ్ము, దూలి మరియు బాంబ్ బ్లాస్టింగ్ తదితర వాటి వల్ల మా ఇండ్లు గుల్లవడంతో వివిధ రకాల వ్యాధులతో మా ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోతున్నాయని ఇప్పుడు తెలిసి తీరా ఆందోళన చెందాల్సి వస్తుందని, మండలంలో సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం, అంబేద్కర్ కాలనీ వాసులు, ఎస్సీ కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కాలనీకి కూతవేటు దూరంలో ఉన్న సైలో బంకర్ ద్వారా రెండు ఓసీల్లో ఉత్పత్తి అయ్యే బొగ్గు ప్రతి రోజు 35 వేల టన్నుల బొగ్గును రైలు ద్వారా లోడు చేసి రవాణా చేస్తుంటారు. ఇట్టి లోడింగ్ సమయంలో సైలో బంకర్ నుండి విపరీతమైన దుమ్ము, దూలి అంబేద్కర్ కాలనీలోని ఇళ్లపైనా, రోడ్లపైన పడి మసిబారి నల్లగా తయారవుతున్నాయి. ఈ దుమ్ము ఇళ్లలోకి ప్రవేశించడంతో పిల్లలు, వృద్దుల సైతం ఊపిరి తిత్తుల వాధులతో పాటు తదితర వ్యాధులు సోకుతున్నాయని కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీకి సమీపంలో ఉన్న కిష్టారం ఓసీలో బొగ్గు ఉత్పతికి చేసే బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయని భయం గుప్పెట్లో పె ట్టుకొని కాలనీ వాసులు జీవిస్తున్నారు.

**జ్వరాల భారిన పడిన అంబేద్కర్ కాలనీ వాసులు :**
సైలో బంకర్ ప్రభావం మూలంగా దుమ్ము,దూలి చేరడం వల్ల అంబేద్కర్‌నగర్ కాలనీన వాసులు గత వారం రోజుల నుండి జ్వరాల భారిన పడటంతో పాటు వీరికి కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుం పొప్పులతో నడవలేని పరిస్థితిలో మంచాలుపడుతున్నారు. పాలకుర్తి కమలమ్మ, బొందుల వెంకన్న, మారోజు వెంకటేష్, నక్కా మరియమ్మ, రాయల రాణి, రాయల భూషణం, బోళ్ల యోహాన్, బొందుల నాగమ్మ తదితరులు జ్వరాల భారిన పడి నడవలేని పరిస్థితిలో నానా అవస్థలు పడుతున్నారు. గురువారం అంబులెన్స్ ద్వారా జ్వర పీడితులను సత్తుపల్లి మరియు ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. సింగరేణి ప్రభావంగా గత కొంత కాలం నుండి ఇబ్బంది పడుతున్నటువంటి ప్రజల కోసం సింగరేణి సంస్థ పట్టించుకోకపోవడం వల్లే మా ఆర్యోగాలు క్షీణించిపోతున్నాయని, ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం స్పందించి నెలలో 2 మెడికల్ క్యాంపులు పెట్టి మాకు వైద్య సౌకర్యం కల్పించాలని కిష్టారం ప్రజలు కోరుతున్నారు. ఈ సైలో బంకర్ ద్వారా అంబేద్కర్ కాలనీతోపాటు కిష్టారం గ్రామంలోని ఇళ్లలోకి కూడా దుమ్ము, దూలి ప్రవేశిస్తుందని, ఈ దుమ్మును రాకుండా చూడాలని కిష్టారం ప్రజలు సింగరేణి యాజమాన్యంను కోరుతున్నారు.



**అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే :**
సింగరేణి ప్రభావిత గ్రామమైన కిష్టారం, అంబేద్కర్ కాలనీ, ఎస్సీ కాలనీల ప్రజలు బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని,సైలో బంకర్ బొగ్గు లోడింగ్ ప్రభావం వల్ల దుమ్ము, దూలి గ్రామమంతా వ్యాపించి ప్రజలకు వివిధ రకాల వ్యాధులు, ఊపిరి తిత్తుల వ్యాధులు సోకి మృతి చెందతున్నారని, వీరందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి వేరే ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గత కొన్ని ఏళ్ల నుండి సింగరేణి వల్ల నానా అవస్థలు పడుతున్నారని, వీరికి శాశ్వతమైన పరిష్కార మార్గాన్ని సింగరేణి యాజమాన్యం చూపించి వారి ఆరోగ్యాలు కాపాడాలని ఎమ్మెల్యే డా. రాఘమయి కోరడం జరిగింది.

## ఎంపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**సత్తుపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:**
దేశ వ్యాప్తంగా తర్వలో పార్లమెంట్‌కు జరగనున్న ఎన్నికల్లో ఖమ్మం బీఆర్ఎస్‌పార్టీ తరుపున ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావును ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కూసంపూడి మహేష్, జెడ్పిటిసి కె. రామారావు, మండల బీఆర్ఎస్ యూత్ అ ధ్యక్షులు వల్లభనేని పవన్, బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, కౌన్సిలర్లు అద్దంకి అనీల్‌లు గురువారం ఖమ్మంలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఎంపి నామా నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించేందుకు శక్తి వంచన లేకండా కృషి చేస్తామని బీఆర్ఎస్ నాయకులు నామా నాగేశ్వరరావుకు ధైర్యం చెప్పారు..



# ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం



సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**సత్తుపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ దశలవారీగా నెరవేర్చి తీరుస్తామని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మండలం, గౌరిగూడెం గ్రామంలో రూ. 29 లక్షల అంచనా వ్యయంతో ఈజీఎస్ మరియు ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను గురువారం ఎమ్మెల్యే డా. రాఘమయి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొన్నటువంటి వివిధ రకాల సమస్యలను పరిశీలించామని, తాము గెలిచిన తరువాత గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన పనులను పూర్తి చేస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగిందని, ఆ దిశగా నేడు పనులు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ పాలనకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సహాయ సహకారాలు అందించాలని, 'తద్వారా పార్టీలకు అతీయుతంగా గ్రామీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, వైస్‌చైర్ పర్సన్ తోట సుజలరాణి, పంచాయతీ రాజ్ జెఇ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వల్లగుళ్ల నర్సింహారావు, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఎండి. కమల్‌పాషా, దొడ్డా శ్రీనివాసరావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## కళాకారులకు స్ఫూర్తి నట శిరోమణి నంద్యాల సత్యకుమారి

### కళా రంగంలో రాణిస్తున్న కల్లూరు మండలం ఎర్రబంజర్ వాసి
### తండ్రి ప్రోత్సాహంతో నాటక రంగ ప్రవేశం





**కల్లూరు, మార్చి 07, ప్రభాతవార్త**
ఆమె చక్కని ఆహార్యంతో రంగ స్థల వేదిక పైకి ప్రవేశిస్తే ప్రేక్షకులు మైమరిచిపోతారు. ఆమె నటన సౌరభవం రంజింపజేస్తుంది. స్త్రీ, పురుషుల పాత్ర ఏదైనా అలవోకగా జీవం పోసి రాణిస్తారు. సజీవ దృశ్యమైన నాటకం తన ప్రాణంగా కళను పోషిస్తున్నారు. అక్షర జ్ఞానం లేని కళాకారిణి పద్యాలను సులువుగా చెప్పడంలో ఆమెకు ఆమె సాటి. పౌరాణిక నాటకంలో పద్యం పాడితే ప్రేక్షకులు పరవశించి పోతారు. ఒదిగి పోతారు. ఆమె ఎవరో కాదు కల్లూరు మండలం ఎర్రబంజర్ గ్రామానికి చెందిన నంద్యాల సక్కు అలియాస్ సత్య కుమారి. పౌరాణికం, సాంఘీకం, జానపద నాటకాలు, బుర్ర కథలు ఇలా అన్ని రంగాల్లో ముప్పై ఏళ్లుగా అప్రతిహాత ప్రదర్శనలతో జాతీయ స్థాయి అవార్డులు సాధిస్తూ కళామతల్లి ముద్దుబిడ్డగా జిల్లాకు వన్నె తీసుకువచ్చారు.

**తండ్రి నుంచి అందిపుచ్చుకున్న కళ...**
పైళ్ల రాఘవులు నాటక రంగ కళాకారుడు. ఆయన ఆరో సంతానంగా పుట్టిన సక్కును చిన్న నాటి నుంచి నాటకాల వద్దకు తండ్రి వెంట వెళ్ళేవారు. దీంతో నాటకరంగంపై మక్కువ పెంచుకున్నారు. స్వతహాగా రంగ స్థలం ప్రవేశం ఉన్న కుటుంబం కావడం, కళపై అభిమానం, తండ్రి ప్రోత్సాహంతో వీరయ్య నాయుడు, పిచ్చేశ్వరరావు గురువుల వద్ద శిక్షణ తీసుకుని ఆమె కూడా తన పదిహేనో ఏటే రంగ స్థలంపై కాలు మోపారు. ఆనాటి నుంచి విభిన్న పాత్రలు పోషిస్తూ పలువురి ప్రశంసలతో పాటు అనేక బిరుదులు, సత్కారాలు పొందారు. జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సైతం గెల్చుకున్నారు. ఒక్కో ఏడాదిలో అరవైకి పైగా ప్రదర్శనలు చేస్తూ నాటకరంగంలో రాణిస్తున్నారు.

**ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పాత్రలు...**
సత్య హరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి పాత్రకు ఎక్కువ బహుమతులు తెచ్చి పెట్టాయి. బ్రహ్మం గారి నాటకంలో ఆదాంబీ, ఈశ్వరి పాత్రలతో పాటు, రామాంజనేయ యుద్ధం నాటకంలో శాంతిమతి, తిరుపతమ్మ నాటకంలో తల్లి పాత్ర, పూలరంగడు నాటకంలో ఎస్పై పాత్ర ఇలా లింగబేధం లేకుండా కళాభిమానులను అలరించే పాత్రలతో ఆహుతులను మెప్పిస్తున్నారు.

**అవార్డులు.. బిరుదులు..**
2016లో కళాసౌరభ అవార్డు అందుకున్నారు. 2017లో విశాఖపట్టణంకు చెందిన మదర్‌థెరిస్సా ఫౌండేషన్ ఉగాది పురస్కార్ 2018లో వే ఫౌండేషన్ జాతీయ స్థాయి కళాకారిణి అవార్డును, 2023 మార్చి 18వ తారీఖున కళావాణి బిరుదు బంగారు అంగుళీకం అందుకున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించాయి. గాంధర్వ గాయని, గాన సుధ, నటగాన మంజరి, జూనియర్ గూడురు సావిత్రి, కళ సార్వభౌమ, నటగాన కోకిల, నాట్య మయూరి, మాధుర్యగాన కోకిల, కళావాణి బిరుదులు అందుకున్నారు.

**కళలను ప్రోత్సహించాలి...**
రంగ స్థలంలో అత్యంత ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న సత్యకుమారి కళాభిమానాన్ని పొందారు. అంతరించిపోతున్న నాటక రంగంలో మొక్కవోని దీక్షతో నాటకాలను ప్రదర్శిస్తూ మన్ననలను పొందుతున్నారు. నాటక రంగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆమె కోరుతున్నారు. పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తూ తమ పాత్రను బ్రతికేస్తున్న కళా శిరోమణి నంద్యాల సత్యకుమారి కళాకారులకు స్ఫూర్తినిస్తుంది.

# తీర్థాల జాతరకు పటిష్టమైన బందోబస్తు

**పోలీసు కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం రూరల్, మార్చి 07, ప్రభాతవార్త**

మహాశివరాత్రి సందర్భంగా పోలీసు కమిషనరేట్ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పోలీసు కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీసు కమిషనర్ సందర్శించారు జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకఉండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వాహకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకుని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాల తిరిగి పరిశీలించారు. సిసి కెమెరాల ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసి బస్ స్టాప్ తదితర ప్రాంతాల దగ్గర బారికేడ్లు ఏర్పాటు పరిశీలించారు. వాహనదారులకు ఇబ్బంది తలెత్తకుండా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్, ఇతర ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ ఫార్మర్లు, జనరేటర్లు అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిఐప తిరుపతి రెడ్డి, ఎస్‌బి ఎసిపి ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.






## న్యూ లక్ష్మీపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**ముదిగొండ,మార్చి 7, ప్రభాతవార్త :**

ప్రశాంతి గ్రామ సమైఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించినటువంటి ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలను ఎంపీటీసీ నానబాల కిరణ్, మాధవి అభినంధించి మహిళలు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విఓప కొట్టే సుభాషిణి మాట్లాడుతూ.... మహిళలు లేనిదే ప్రపంచం లేదు. మహిళలంటే అవనిలో సగం, ఆకాశంలో సగం అని చెప్పుకుంటాం. కానీ వారికి సమాజంలో ఉద్యోగాలు చేయడానికి ఏపాటి అవకాశాలు ఉంటాయో... పెద్దగా చెప్పాల్సిన పనిలేదు. సృష్టికి మూలం ఆమె అని పూజిస్తాం. గౌరవిస్తాం.. గుడులు కడతాం. కానీ ఆడపిల్ల తల్లి గర్భం నుంచి బయటకు రాకుండానే చిదిమేస్తాం. వీటన్నింటిని ఎదుర్కొని వచ్చిన వారు గృహిణిగా, తల్లిగా, ఉద్యోగిగా, ప్రజా ప్రతినిధిగా అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విఓఓబి కోరట్ల పద్మ, కన్నోజు అమరావతి, గ్రామ మహిళా శ్రేణులు, ఆశా వర్కర్లు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

**ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడి**

**నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్తః**

అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న 15వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. వైద్య శిభిరంలో డాక్టర్ కాటమనేని రాజశేఖర్ (ఎంబిఎస్, డిసిహెచ్, డిఎన్బి), పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ యాలమూడి కావ్యచంద్ (ఎంబిబిఎస్, ఎండి జనరల్ మెడిసన్, పిజి డిప్లొమా ఎండ్రోకైనాలజీ, డయాబెటాలజీ), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసన్), ఎస్‌కే.హస్నద్‌బాబా (ఎంబిబిఎస్) రోగులకు వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. అలాగే, శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. అంతేకాక, షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వచ్చే వారికి వెంటనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, లేని యెడల ఉదయం ఆరు గంటలకే వైద్య శిభిరంకు రోగులు వచ్చి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. బిపి, షుగర్ రోగులకు రూ.100లకే మందులు పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. పేదలకు వైద్యంను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పధంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంకు ప్రజల నుంచి విశేషంగా ఆదరణ లభిస్తోందని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.



## క్రీడా పోటీలు స్నేహ సంభందాలు పెంచుతాయి



**-నేలకొండపల్లి ఎస్సై టి.నాగరాజు వెల్లడి**

**నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్తః**

క్రీడా పోటీల వలన యువకుల మధ్య స్నేహ సంభందాలు పెరగటమే కాక యువకులలో దేహధారుడ్యం పెరుగుతుందని నేలకొండపల్లి ఎస్సై టి.నాగరాజు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ఆవరణ నందు నెహ్రూ యవక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన కేంద్రం అధికారి చింతల అన్వేష్ ఆధేశాలతో అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి కమర్తపు భానుచందర్ సహకారంతో బ్లాక్ లెవల్ కబడ్డీ, ఖోఖో, టగ్‌ఆఫ్‌వార్, వాలీబాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను నేలకొండపల్లి ఎస్సై టి.నాగరాజు ప్రారంభించి ప్రసంగించారు. క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, ఎన్‌వైకే వాలంటీర్‌లు సండా సుధీర్‌కుమార్, పరాళ్ళ శోభన్‌బాబు, నల్గొండ రాము, కడారి ఉష, కళాశాల అధ్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్ధిక స్వాలంభనతో బలమైనశక్తిగా ఎదగాలి

**నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య వెల్లడి**

**నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్తః**

మహిళలు అందరు ఆర్ధిక స్వాలంభనతో బలమైన శక్తిగా ఎదగాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య పిలుపు నిచ్చారు. మహిళా దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని మండల మదర్ థెరిస్సా సమాఖ్య కార్యాలయం నందు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అంతకు ముందు కేక్‌ను ఆమె కట్ చేసి అందరికి పంచారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి వజ్జ రమ్య మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలతో పాటు రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆమె చెప్పారు. అనంతరం, ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళా విజేతలకు ఆమె బహుమతులు అందచేసారు. అంతకు ముందు నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్యకు మండల అదికారులు, మహిళా సమాఖ్య సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో ఎం.యర్రయ్య, ఎంపివో శివ, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, సమాఖ్య ఏపిఎం బి.అశోకరాణి, సమాఖ్య అధ్యక్షురాలు బొల్లికొండ శ్రీలత, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, సమాఖ్య సిబ్బంది, వివోఏలు, ఉపాధి మహిళా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ మహిళా కార్యదర్శులు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాలలో అగ్రస్ధానంకు ఎదగాలి

**కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి పిలుపు**

**నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్తః**

మహిళలు అన్ని రంగాలలో అగ్రస్ధానంకు ఎదగాలని కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని గురువారం కోనాయిగూడెం, ఆచార్లగూడెం, కొరట్లగూడెం గ్రామాల నందు ఆయా గ్రామ దీపికలు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలకు ముగ్గులు, క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలయిన మహిళలకు బహుమతులను ఆమె అందచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తురక పాపయ్య, పెంటమళ్ళ పుల్లమ్మ, మాజీ ఉపసర్పంచ్ మాగం సైదులు, మాజీ వార్డుమెంబర్ గోపి, వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్‌కుమార్, గుగ్రాల లింగరాజు, వివోలు కొమ్మినేని పుష్పావతి, కుమ్మరి నాగమణి, జిల్లపల్లి సుభద్ర, మారుతి మమత, మంకెనపల్లి శైలజ, బచ్చలకూరి సుజాత, అంగన్‌వాడీ టీచర్‌లు వి.నాగమణి, నిర్మల, బచ్చలకూరి ఆయమ్మ, మీసాల ఉష. పలువురు మహిళలు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలి....

**ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపు**

కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణించి పురుషులకు ధీటుగా ఎదగాలని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, ఎం.నర్సింహారావు, మున్వర్, రమేష్‌లు గురువారం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలంలోని ఉపాధ్యాయులకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి బి.తారాదేవిని సన్మానించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు, మురళీధర్‌రెడ్డి, ఎం.నర్సింహారావు, వెంకటేశ్వరస్వామి, జి.విద్యాసాగర్, ఎండి మున్వార్ అహ్మద్, బి.రమేష్, బి.సీతారాం, ఏ.బాబురావు, ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పరిహారం పొందిన ప్రధాన రహదారికి పట్టా

**తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ లీలలు**

**లబోదిబోమంటున్న బాధితులు**

**బీఆర్ఎస్ నాయకులు మీ సేవ నిర్వాహకుడే సూత్రధారులు**

**భూమి లేకున్నా కాగితాలలో వుంటే చాలట**

**భారీ మొత్తంలో చేతులు మారిన నగదు**




**అశ్వాపురం, మార్చి07, ప్రభాతవార్త.**

1970-80దశకంలో కొత్తగూడెం మణుగూరు ప్రధాన రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయి పరిహారం పొందిన భూములకు మళ్ళీ పట్టాలు జారీచేసిన ఘనత అశ్వాపురం రెవెన్యూ అధికారులకే చెల్లుతుంది. నెల్లిపాక రెవెన్యూ పరిధి మొండికుంట పంచాయతీలోని భీమునిగుండం కొత్తూరు స్టేజీ వద్ద కుందారం కాలువకింద రోడ్డు నిర్మాణంలో భాగంగా 508,509సర్వేనెంబర్లలో కొంతభూమిని ప్రభుత్వం సేకరించి రైతులకు పరిహారం చెల్లించింది. అందులో సర్వేనెంబర్ 509లో 1.20ఎకరాలు వుండగా రోడ్డుకింద 0.25కుంటలు పోగా మిగిలిన భూమిలో ముద్దం సైదిరెడ్డి పేరున 0.10కుంటలు, ముద్దం పద్మావతి పేరున 0.10కుంటలు, పసుల సుజాత పేరున 0.06కుంటలు, పసుల పూలమ్మ పేరున 0.03కుంటలు వుంది. మిగిలిన 0.06కుంటలు బూర్గంపాడుకు చెందిన తాళ్ళూరి వెంకటరావు పేరుతో వుండగా ఆయన ఆరేండ్లక్రితం మృతిచెందడంతో ఆయన భార్య లక్ష్మితాయారమ్మ వారికి 0.25కుంటల భూమి వున్నట్లుగా తన పేరుతో పట్టాచేయాలని దరఖాస్తు చేసుకోగా రోడ్డునిర్మాణంలో 0.25కుంటటు పోయిందని మీకు 0.06కుంటల భూమి మాత్రమే వుందని అప్పటి తహశీల్దార్ వారికి ఆఫీస్ లెటర్ ద్వారా తెలియజేశారు. 2023లో విధులు నిర్వర్తించిన తహశీల్దార్ ఆమెకు 0.25కుంటల భూమి వున్నట్లుగా నివేదిక అందజేయడంతో వారసత్వంగా ఆమెకు 509/అ/1నెంబరుతో ధరణి పట్టాదారు పాసుపుస్తకం వచ్చింది. విషయం తెలుసుకున్న కొంతమంది మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పావులు కదిపి మీ సేవ నిర్వాహకుడి సాయంతో అంతా మేము చూసుకుంటామని ఆమెకు అభయమిచ్చి ఆర్థిక స్థితిగతులు మిన్నగావున్న ఓ గిరిజనేతర వ్యక్తికి అత్యధిక ధరకు భూమిని కట్టబెట్టి, ఏ టైమ్ ఎలా వస్తుందోనని ఖరీదుచేసిన భూమిని మండలానికిచెందిన గిరిజన వ్యక్తి పేరుతో ఈ నెల 4న రిజిస్ట్రేషన్ చేయించారు. అదే సర్వేనెంబక్లలో వున్న బాధితులు తహశీల్దార్‌ను ఆశ్రయించి మీ కన్నా ముందు 10మందికి పైగా తహశీల్దార్లు ఇక్కడ విధులు నిర్వర్తించారు. అయినా మా గోడు ఎవరూ పట్టించుకోలేదు. మీరు భూములపై విచారణ చేయకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేశారని అడుగగా, మీ భూములు ఎక్కడికీ పోలేదని తహశీల్దార్ సమాధానమిచ్చినట్లు వారు తెలిపారు. లేని భూమిని వున్నట్లుగా చూపి లబ్దిపొందాలని చూస్తున్న లక్ష్మితాయారమ్మపై తగినచర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

**దొంగ కాగితాలు సృష్టించి సగంభూమి కాజేశారు : వేదగిరి మోహన్‌రావు బాధితుడు**



ఇప్పటికే అనేక దొంగ కాగితాలు సృష్టించి సగంభూమి కాజేశారు. వున్న కాస్తభూమిని కూడా లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. యేండ్ల తరబడివున్న భూమి రికార్డులను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

**జిల్లా ఉన్నతాధికారులు సర్వే చేపట్టి మా భూములు మాకు దక్కేందుకు కృషి చేయాలి : పసుల పూలమ్మ బాధితురాలు**



లక్ష్మి తాయారమ్మ వద్ద మా మామ ఖరీదంచేసిన భూముల గురించి మాట్లాడుదామంటే రాని ఆమె లేని భూమిని ఎక్కడ చూపిస్తుంది. జిల్లా ఉన్నతాధికారులు సర్వే చేపట్టి మా భూములు మాకు దక్కేందుకు కృషి చేయాలని కోరుతున్నా.

**ఇరువర్గాల పత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు : తహశీల్దార్**

భూమి బదాలయింపు విషయంపై తహశీల్దార్‌ను వార్త విలేకరి వివరణ కోరగా, మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్నాక భూమికి సంబంధిత పత్రాలు సమర్పించినందున నిబంధనలకు లోబడి కొన్నవారికి రిజిస్ట్రేషన్ చేశానని, రిజిస్ట్రేషన్ అనంతరం అభ్యంతరం తెలుపుతున్న ఇరువర్గాల పత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామన్నారు.

# మాతృభాషను తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా చెప్పాలి

**మిలినియం హైస్కూల్ వార్షికోత్సవంలో మంత్రి తుమ్మల**

**విద్యావిభాగం, మార్చి7, ప్రభాతవార్త:**



ప్రతి విద్యా సంస్థలోను మాతృ భాషను ఒక సబ్జెక్టుగా ఖచ్చితంగా చెప్పాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిలినియం హైస్కూల్ యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. గురువారం మిలినియం విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంస్థ తన చిరకాల మిత్రుడు మహ్మద్ బషీరుద్దీన్ కుమారుడు మహ్మద్ జాహెద్ అలీ నడిపిస్తున్నారని విద్యాసంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అనేక విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థు కు విద్యాసంస్థ యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలియజేశారు.

**-అంచెలంచెలుగా ఎదిగిన మిలినియం విద్యాసంస్థ-**

ఖమ్మంనగరంలోని విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన ఆంగ్ల విద్యను అన్ని వర్గాల పిల్లలకు అందించే లక్ష్యంతో ఏర్పడిన మిలీనియం హైస్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు ఆదరణ ప్రోత్సాహంతో అంచెలం చెలుగా ఎదుగుతుంది. ఒకటవ తరగతి నుంచి పదవతరగతి వరకు అన్ని తరగతుల్లోనూ, ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, మిలినియం హైస్కూల్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఉన్నత విద్యావంతులు ఎంబీఏ ఎల్ఎల్‌బి చదివిన మహ్మద్ జావేద్ అలీ ఈ విద్యాసంస్థను కొన్ని ఉన్నత లక్ష్యాలతో, సేవా దృక్పదంతో 2014లో ప్రారంభించారు. ఇది ఇలా ఉంటే చిన్నపిల్లలోని ప్రత్యేకమైన నైపుణ్యాలను ప్రతిభను గుర్తించే ప్రత్యేక బోధ నా విదానాన్ని అమలు చేస్తూ యూరోకిడ్స్ ప్రీస్కూల్స్ 2011లోనే ఆయన ప్రారంభించి విజయవంతంగా నడిపిస్తున్నారు. 2014 నుంచి ఒకటవ తర గతి నుండి 10వతరగతి వరకు విద్యను అందించేందుకు హైస్కూల్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తూ గత సంవత్సరం కూడా పదవతరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించారు. ఏ1 గ్రేడ్‌లో 9మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, ఏ2 గ్రేడ్‌లో 20మంది, బి1గ్రేడ్‌లో 15మంది, బి2గ్రేడ్‌లో 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. స్కూల్ సగటు ఉత్తీర్ణత 8.5శాతం సాధించారు. స్కూల్ టీచర్లు క్లాసులోనేకాక, క్లాసు బయట కూడా విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడటం ఈ స్కూలు ప్రత్యేకతగా చెప్పవచ్చు.

**-ఒలంపియాడ్, సాక్షి స్పెల్‌బిలో కూడా ప్రతిభ-**

ఇది ఇలా ఉంటే ఎస్ఓఎఫ్ ఒలంపియాడ్ ప్రపంచ స్ధాయి పరీక్షలోనూ మిలీనియం హైస్కూల్ విద్యార్థులు మొదటి ర్యాంకులు సాధించారు. తమ స్కూల్ పేరును ఇనుమడింప చేస్తున్నారు. అదే విధంగా గత ఐదేళ్ల నుంచి సాక్షి స్పెల్‌బి కాంపిటీషన్స్‌లో ఈ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించి క్వాలిపై కావడంతో పాటు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి మహ్మద్ జహీర్ అలీ, విద్యాసంస్థల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**కమిషనర్ సునీల్‌దత్**

**రఘునాధపాలెం, మార్చి7, ప్రభాతవార్త:-**



మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని జాతరకు విచ్చేసి భక్తులకు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు ముందస్తు చర్యలతో రోడ్ మ్యాప్‌ను గురువారం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ విడుదల చేశారు. రఘునాధపాలెం మండల పోలీస్‌స్టేషన్ నుండి తీర్ధాల వైపు వెళ్లే రోడ్డు మార్గాల్లో పరిశీలించిన అనంతరం వాటి వివరాలను తెలిపారు. ఖమ్మం పట్టణం వైపు నుంచి శుక్రవారం తెల్లవారుజామున 3గంటల నుంచి రాత్రి 8గంటల వరకు కామంచికల్, దానవాయిగూడెం, రామన్నపేట, మున్నేరు వాగు బ్రిడ్జి మధ్యలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆర్టీసి బస్సులు మినహా ద్విచక్ర వాహనాలు కార్లు, ఆటోలు, పార్కింగ్ చేసుకొనే వెసులుబాటును కల్పించారు. ట్రాక్టర్లు, ట్రాలీలు, కామంచికల్ పాటివారిగూడెం నుండి జాన్‌బాద్‌తండా వెళ్లేదారిలో సమీపాన ఉన్న రాధాకృష్ణ సుబాబుల్ తోట ప్రక్క నుండి కామంచికల్ బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలు నిలుపుదల చేసుకోవచ్చు. డోర్నకల్ వైపు నుంచి పాపటపల్లి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద నుండి కుడి వైపు ఉన్న జామాయిల్ తోటలో వాహన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. మద్దివారిగూడెం నుండి మంగళగూడెం వచ్చే వాహనాలకు తీర్థాల గ్రామ ప్రవేశం నందు వాహనాలను నిలుపుదల చేసే పార్కింగ్‌ను నిర్మించారు. కురవి ములకలపల్లి వైపు నుండి జాతరకు వచ్చే భక్తులకు వాహన సదుపాయాలు ఆటోలు, ట్రాక్టర్లతో పాటు సమీపంలోని పార్కింగ్‌లకు నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే నిలుపుదల చేసిన విధంగా పోలీసులకు సహకరించాలని సూచించారు.



# మహిళలకు చట్టాలు రక్షణగా ఉన్నాయి

**- మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 ః**

మహిళ ఒంటరి కాదని, మహిళలు అన్నిరంగాల్లో ముందుకు వచ్చి రాణించేందుకు వారికి చట్టాలు రక్షణగా ఉన్నాయని మణుగూరు జూడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు మెసిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మణుగూరు కోర్టులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్నిరంగాల్లో పురోగతి సాధిస్తున్నారని, కొందరు మహిళలు ఇంకా అణిచివేతకు గురవుతున్నారని వారికి చట్టాలు రక్షణగా ఉంటాయన్నారు. అనంతరం మహిళా లాయర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, న్యాయవాది సావిత్రి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.28 కోట్ల విలువైన.. 11,545 కేజీల గంజాయి దహనం



**ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మార్చి 7 - ప్రభాతవార్త:**

జిల్లాలోని ఆరు పోలీస్ స్టేషనర్లలో నమోదైన 33 కేసుల్లో వివిధ సందర్భాల్లో నింధితుల వద్ద నుంచి సీజ్ చేసిన 11,545 కేజీల నిషేదిత గంజాయిని హేమచంద్రాపురం గ్రామ శివార్లలోనిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేదిత గంజాయి విలువ రూ.28 కోట్లున ఉంటుందని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ ఎంటీవో కృష్ణా రావు, ఆర్ఎస్సై జగన్‌ల ఆధ్వర్యంలో కోర్టు అనుమతి తీసుకొని ఈ నిషేదిత గంజాయిని ఉదయం నుంచి సాయంత్రం వరకు దహనం చేశారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌సింగ్, డీఎస్పీలు రెహమాన్, సతీష్‌కుమార్, డీసీ ఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగ రాజు, ఆర్ఐలు, సీఐలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు శ్రీనివాస్‌కు నివాళులర్పించిన కొత్వాల



పాల్వంచ, మార్చి 7 – ప్రభాతవార్త:
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్ ముదిరాజ్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. పాల్వంచ కేటీపీఎస్ ఇంటర్మీడియట్ కాలనీలో శ్రీనివాస్ దశదిన కార్యక్రమంలో పాల్గొని సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూధన్‌రావు, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వజ్జల రాము పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7 – ప్రభాతవార్త:



జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల. నేటి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమ శివుని కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి పథకానికి ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెంకు చెందిన కెలినేని వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు రూ.1,00, 116లను విరాళంగా సమర్పించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా అంతరాలయంలో అధికారులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహింపజేసి శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిదిలో వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## మారుమూల అటవీ గ్రామాలో వైద్యశిబిరం

చర్ల, ప్రభాతవార్త :
చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అటవీ గ్రామాలు బట్టిగూడెం, బత్తెనపల్లి గ్రామాలలో వైద్యాధికారి డా.దివ్యనయన ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఐదుగురు జ్వరం ఉన్నవారికి మలేరియాకు సంబధించిన ఆర్‌డీటీలు చేశారు. మలేరియాకు లేని వారికి వైరల్ ఫీవర్‌గా గుర్తించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈవో బాబురావు, హెల్త్ అసిస్టెంట్‌లు వరప్రసాద్, వేణు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్‌కని వెళ్లి... తిరిగిరాని లోకాలకు...

మైదానంలోనే గుండెపోటుతో యువకుడు మృతి
శోకసంద్రంలో కుటుంబీకులు, స్నేహితులు



కొత్తగూడెం క్రైం, మార్చి 7 – ప్రభాతవార్త:
క్రికెట్ ఆట అంటే ఆ యువకుడికి ఎంతో ఇష్టం. క్రికెట్ ఆడుతూనే తిరిగిరాని లోకాలకు వెళ్తాడని గ్రహించలేకపోయాడు. ఆటకని వెళ్లి మైదానంలోనే గుండెపోటుతో కుప్పకూలి తిరిగిరాని లోకాలకు వెళ్లిన విషాద సంఘటన సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... గౌతంపూర్ మిలీనియం కాలనీలో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికుడు పొనగంటి అంకుష్‌కి ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు పొనగంటి యశ్వంత్ (33)కు క్రికెట్ ఆట అంటే ఎంతో ఇష్టం. ఎప్పటి మాదిరిగానే క్రికెట్ మ్యాచ్ ఆడేందుకు వెళ్లాడు. క్రికెట్ ఆట ఆడుతున్న సమయంలో ఒంట్లో నలతగా ఉందని బయటకు వచ్చి చెట్టు నీడకు కూర్చొని ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి స్నేహితులు ఆస్పత్రికి తరలించాలని అనుకునే లోపే యశ్వంత్ మృతి చెందాడు. దీంతో అప్పటి వరకు తమతో సరదాగా గడిపిన తమ స్నేహితుడు యశ్వంత్ మృతితో తోటి క్రీడాకారులు, యువకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్




కొత్తగూడెం క్రైం, మార్చి 7 – ప్రభాతవార్త:
త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఎస్‌హెచ్‌వో శివప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి గొడవలు ఘర్షణలకు పాల్పడకూడదని సూచించారు. మితిమీరిన ప్రవర్తిస్తే పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నకిలీ విత్తనాలతో మోసపోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలి

విక్రయించిన బాలాజీ ఫెర్టిలైజర్స్ దుకాణంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ



పాల్వంచ(ములకలపల్లి), మార్చి 7 ప్రభాతవార్త :
నకిలీ విత్తనాలతో మోసపోయిన తాళ్లపాయ గిరిజన రైతులకు పరిహారం అందించి విత్తనాలు అందించిన విత్తన దుకాణంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో నకిలీ విత్తనాలతో మోసపోయిన గిరిజన నరైతులకు మద్దతుగా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గిరిజన రైతులు కాబట్టే న్యాయం చేయడంలో అధికారులు, ప్రభుత్వ విత్తన కంపెనీలు ఉదాసీనత వహిస్తున్నాయని, ఇదే బాలాజీ ఫెర్టిలైజర్ విత్తనాల దుకాణంలో మాధారం గ్రామానికి చెందిన గిరిజనేతర రైతుకు కాలం చెల్లిన పురుగుమందులు విక్రయించి పదెకరాల పంట నష్టానికి కారణమైన దాఖలాలు అనేకం ఉన్నాయన్నారు. అమాయక గిరిజనులను మోసం చేస్తున్న ఈ దుకాణంపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, గిరిజన రైతుకు తక్షణమే పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతులకు న్యాయం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పోతుగంటి లక్ష్మణ్, యర్రగొర్ల రామారావు, నకిరికంటి నాగేశ్వరరావు, పొడియం రాజు, మడివి మహేష్, మడకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులను తిరిగి విచారణ చేయించి గుర్తించాలి

డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ, మార్చి 7 – ప్రభాతవార్త:
గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను గృహలక్ష్మీ, పథకం కిందగ్యాస్ సిలిండర్ మంజూరులో సాంకేతిక లోపంతో కొంతమందిని అనర్హులుగా గుర్తించారని, అట్టి వారిని తిరిగి ధరఖాస్తు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ ఎంపీడీవోకార్యాలయంలో ధరఖాస్తు కేంద్రాన్ని కొత్వాల పరిశీలించారు. మండల అధికారి విజయభాస్కర్‌రెడ్డితో పాటు సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, ఎంపీటీసీ భూక్యా శంకర్, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వజ్జాల రాము, తెల్లం మల్లేష్‌లు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో ఓటరు నమోదు, సద్వినియోగంపై అవగాహన సదస్సు




పాల్వంచ, మార్చి 7 – ప్రభాతవార్త:
కేటీపీఎస్ 5,6 దశలలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఇండస్ట్రీయల్ సెంటర్ జీఎం సౌజన్యంతో స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు నమోదు, సద్వినియోగం అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసూనరాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పటిష్టమైన పార్లమెంటరీ వ్యవస్థ నిర్మించబడాలంటే భారత దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ పౌరుడు ఓటరు నమోదు చేయించుకొని సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఇండస్ట్రీయల్ జీఎం తిరుపతయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎంఆర్‌వోలు జి.వివేక్, డి.పుల్లయ్య, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా కార్మిక సంక్షేమ అధికారి షర్ఫుద్దీన్, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్ పృథ్వీ, కేటీపీఎస్ ఎస్ఈలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పాల్వంచ, మార్చి 7 – ప్రభాతవార్త:
జిల్లాకలెక్టరేట్ ఎదుట కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్లమెంటరీ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బడాబాబులు ఇచ్చే మామూళ్లకు అలవాటుపడిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి రవి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు

**బిసిలు అందరం కలిసి కేసిఆర్‌కు కృతజ్ఞత తెలిపాలి**

**కృతజ్ఞత సభలో పువ్వాడ, వద్దిరాజు**



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
ఖమ్మంజిల్లాకు చెందిన బిసి బిడ్డ వద్దిరాజు రవిచంద్రకి రాజ్యసభ ఇవ్వాలని కోరామని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలో వద్దిరాజు రవిచంద్ర అభినందన, కేసిఆర్ కృతజ్ఞత సభలో నామ మాట్లాడుతూ రవిచంద్ర పేరు అనేక సార్లు ప్రస్తావించిన ఫలితంగా రెండవసారి రాజ్యసభ దక్కిందని అన్నారు. బిసిలకు దక్కిన గౌరవంగా ఈ ఎన్నికను చూడాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తామిద్దరం జిల్లాకు మరింత సేవ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అజయ్‌కుమార్ మాట్లాడుతూ గాయత్రి రవి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని ఆయన బిసిలోనే అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అని అన్నారు. అందరి వాడిగా పేరు తెచ్చుకున్న రవి రెండవ సారి రాజ్యసభకు ఎన్నిక కావడం పట్ల అభినందనలు తెలుపుతున్నానని ఇచ్చిన మాట ప్రకారం మాట నిలుపుకున్న కేసిఆర్‌కు కృతజ్ఞత తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి రవి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరి ఆరు సంవత్సరాలైన తానుఈ సమయంలో రెండుసార్లు కేసిఆర్ దయ వల్ల రాజ్యసభకు ఎన్నికయ్యాయని ఈ సందర్భంగా కేసిఆర్‌కు కృతజ్ఞత తెలుపుతున్నానని అన్నారు. నామ నాగేశ్వరరావుకు కూడా ఓట్లు వేసి వచ్చే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన బిసి వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాత మధు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య బిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, స్పోర్ట్ ఆథారిటి చైర్మన్ ఆంజనేయ గౌడ్, తెలంగాణ జెఏసి చైర్మన్ తన్నీరు వెంకటేషం, గొర్రెల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ బాలరాజు, నాయకులు పుట్టం పురుషోత్తం, పారా నాగేశ్వరరావు, గ్రానైట్ ఆసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజు, కొండబాల కోటేశ్వరరావు, జూలూరి గౌరిశంకర్, దిద్దిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కష్టంలోనే విజయం ఉంది

**న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్**

**న్యూవిజన్‌లో పదవ తరగతి విద్యార్ధులకు వీడ్కోలు వేడుక**

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి7, ప్రభాతవార్త:-**
పదవ తరగతి విద్యార్ధుల విజయాన్ని కాంక్షిస్తూ వీడుకోల వేడుక నగరంలోని న్యూ విజన్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యండి. అబాద్ అలీ తెలిపారు. పదవతరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్ధులకు 9వ తరగతి విద్యార్ధులు వీడుకోలు పలుకుతూ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధులు పాఠశాలలో గడిసిన మధుర స్మృతులు, జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యూ విజన్ విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్ మాట్లాడుతూ విద్యార్ధులు కష్టపడి జాగ్రత్తతో చదువుకుంటే జీవితం విజయపధంలో నడుస్తుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఇరువై రోజులు కీలకంగా తీసుకొని, చదివిన అంశాలను పునరుశ్చరణ గావించుకోవాలని సూచించారు. పరీక్షలలో తీసుకోవాల్సిన మెలకువలను విద్యార్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్, ప్రిన్సిపాల్స్, యండి. అబాబ్ అలీ, జె.వి. మైఖేల్, సిహెచ్ మాదవి పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు

**అనాధ దివ్యాంగ పిల్లలకు అన్నదానం**

**తల్లాడ(వైరా), మార్చి07, ప్రభాతవార్త:**
సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, మోహన్‌రావు దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలను గురువారం బోనకల్‌లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఘనంగా నిర్వహించారు. వారి దత్త పుత్రిక సోను చేతుల మీదుగా శాంతి నిలయంలో ఉన్న అనాధ దివ్యాంగ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచన, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యాంగులకు చేయూత అందించాలని కోరారు. నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ జీవితంలోని ప్రతి ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలో జరుపుకుంటున్న గుడిమెట్ల రజిత, మోహన్‌రావు దంపతులకు శాలువాలు కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి నిలయం సిస్టర్స్ ప్రేమ, శృతి, శ్యామల, రోషాలియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు టీటీఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం**

**రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు**

**కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో టీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.బాబురావు, ఏ.బన్సీలాల్ అధ్యక్షతన గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు పాల్గొని మాట్లాడుతూ.... మెగా డీఎస్సీ 2024లో ఏజన్సీ ప్రాంతంలోని ఖాళీ పోస్టులను ఏజెన్సీ గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3కి బదులుగా అసెంబ్లీలో చట్ట సవరణ చేసి కొత్త జీవోను ప్రకటించాలని, టెట్ పేరుతో కాలయాపన చేయకుండా ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని, ట్రెజరీలో ఉన్న 2 డీఏల ఫైల్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. పీఆర్సీ కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పాత పీఆర్సీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్‌సీఏ, ఏహెచ్‌ఆర్‌ఏల జీవోలను వెంటనే విడుదల చేసి కొత్త పీఆర్సీ నివేదికలో పొందుపరచాలని, పీఈటీ, భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల టీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ ప్రకటించి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీజీహెచ్ఎం జి.వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రామ్‌సింగ్, జిల్లా గౌరవాధ్యక్షులు డి.ఈర్యా, ఉపాధ్యాయులు కామేశ్వరరావు, ధశర థం, రవి, కిరణ్, శ్రీనివాసరావు, కృష్ణ, రాజశేఖర్, సూరిబాబు పాల్గొన్నారు.

## మహిళలు ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి

**డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త ః**
మహిళలు మాజీ ప్రధాని ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని రాజకీయ చైతన్యంతో మహాత్మ సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు, మెహందీ కార్యక్రమం, ఓటర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, పాత సాంప్రదాయాలను, కట్టుబాట్లను పక్కకు నెట్టి చదువుకోవాలని, ఇంటికి దీపం ఇల్లాలు అన్నట్లు పిల్లలకు చదువు, విజ్ఞానం నేర్పించవల్సిన బాధ్యత మహిళలదేనని అన్నారు. రాజకీయ చైతన్యంతో ముందడుగు వేసి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కటికోల వీరభద్రం, ఏపీఎం కట్ట సురేంద్రబాబు, మండల మహిళా అధ్యక్షురాలు బి.అనురాధ, బి.నాగేంద్రబాబు, సిసి పెరుగు మల్లయ్య, వంశీ, అంగన్వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## స్త్రీల సాధికారిత అస్తిత్వమే సమాజ చైతన్యం

**ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా**

**ఖమ్మం కల్చరల్, మార్చి7, ప్రభాతవార్త:-**
ఈనాటి సాంకేతిక ఆధునిక కాలంలో భారత్ వంటి దేశాల్లో స్త్రీల సాదికారిక స్వేచ్ఛ అస్తిత్వ సమభావనే, సమాజ చైతన్య పురోగమనానికి దీపదారిలా నిలుస్తుందని ఎస్ఆర్‌బిజిఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు. గురువారం నాడు కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం శుక్రవారం జరుగనున్న నేపధ్యంలో గత పదిహేను రోజులుగా యాభై మంది విద్యార్ధినులకు రిసోర్స్‌పర్సన్ దివ్య ఆధ్వర్యంలో పెళ్లి అలంకరణ వస్తువులు తయారి అనే అంశంపై నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఇటీవలే న్యాక్ అక్రిడిటేషన్ ఉత్తమ గ్రేడ్ సాధించడంలో కీలక భూమికను పోషించిన ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.రమాసత్యవతిని, మహిళా అద్యాపకులు ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కో.ఆర్డినేటర్ డా.జె.అనురాధ, వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.వి.రెడ్డి జీవన్‌కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జె.రమేష్, ఎగ్జామ్ కంట్రోలర్ డా.ఎన్.గోపి, మహిళా అధ్యాపకులు డి.సుజాత, డా.లక్ష్మీకాంతం, అనితకుమారి, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం కాదు సమాన అవకాశాలకై పోరాడుదాం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో టీఎస్‌యూటిఎఫ్ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ పాఠశాల నుండి వరలక్ష్మి ఈ సభకు అధ్యక్షత వహించగా మహిళల స్థితిగతులు చర్చిస్తూ మహిళాభివృద్ధికి జరిగిన పోరాటాలు కృషి వంటి వివరిస్తూ పలువురు ప్రసంగించారు. పురుషులతో పాటు అన్ని విషయాల్లోను సమాన అవకాశాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వివిధ వియాలలో ఇప్పటికే మహిళలు అనేక రకాల వివక్షతలకు గురవుతున్నారని, ముఖ్యంగా విద్యారంగం ద్వారానే మహిళలు సంపూర్ణ అక్షరాస్యత ఉన్నత చదువులతో చురుకుగా ఉండడం ద్వారా సమానత్వ భావాలను తీసుకురాగలుగుతారని తెలిపారు. ఈ సభలో ప్రసంగించిన వారిలో పద్మావతి, ఉషశ్రీ, ఉమాదేవి, శ్రీదేవి, సునీత, పరమేశ్వరి ఉండగా, మంగవేణి, జయశ్రీ, అనిత, దివ్యచంద్రిక, మండల అధ్యక్ష్య, కార్యదర్శులు ఎం.సత్యనారాయణ, టీ.రమేష్‌లు పాల్గొన్నారు.